

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 168 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 27 అక్టోబర్ 2025 | వెల : 4/-

## 'స్థానిక' పోరు
# మరింత ఆలస్యం

- పదవీకాలం ముగిసి.. సమస్యలు పేరుకుపోతున్నాయి
- తేలని రిజర్వేషన్ అంశం.. మరోమార్గం కనిపించడం లేదు :
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తర్వాతే ఎలక్షన్స్‌పై ముందుకు!
- వచ్చే నెల 3న హైకోర్టు ఏం చెబుతుందో చూసి 7న నిర్ణయం
- పంచాయతీల ఎన్నికల ఆలస్యంతో బీసీల్లో పెరుగుతున్న ఉత్కంఠ
- ఆచితూచి వ్యవహరిస్తున్న ప్రభుత్వం




**హైదరాబాద్**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. నవంబర్ 3న హైకోర్టులో విచారణ తర్వాత 7న చర్చించాలని ఇటీవల కేబినెట్ నిర్ణయించింది. అయితే నవంబరు 11న జరిగే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ ముగిసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంచాయతీల ఎన్నికల ఆలస్యం వల్ల బీసీల్లో ఉత్కంఠ పెరగడంతో పాటు స్థానికంగా సమస్యలు పేరుకు పోతున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఒకడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్నట్లుగా కొనసాగుతోంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ముందుకెళ్లే విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. - మిగతా3లో




## నేడు ఈసీ ప్రెస్‌మీట్

- దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'పై కీలక ప్రకటన!
- తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై ప్రకటన చేసే అవకాశం
- వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు సమాచారం

## కాంగ్రెస్‌కు ఓటేస్తే
# ఇంటికి బుల్డోజర్

- కారు కావాలో.. బుల్డోజర్ కావాలో ప్రజలు తేల్చుకోవాలి
- రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది: కేటీఆర్
- రాష్ట్రంలో మైనార్టీ ప్రాతినిధ్యంలేని ప్రభుత్వం ఉందని ఎద్దేవా



**బంజారాహిల్స్/గోల్కొండ**

రాష్ట్రంలో దండుపాళ్యం ముఠా పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం తెలంగాణ హోటల్స్ కార్మిక యూనియన్ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలువురు కార్మిక నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోనూ, అనంతరం జూబ్లీహిల్స్ ప్రచారంలోనూ కేటీఆర్ మాట్లాడారు. 'మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారు. - మిగతా3లో



## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ

- లొంగిపోయిన మరో 21 మంది మావోలు
- ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు



## బీహార్ ప్రచారానికి
# కాంగ్రెస్ సిద్ధం

- సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల
- తొలి దశ ప్రచారం కోసం 40 మంది అగ్రనేతలను ప్రకటించిన పార్టీ
- జాబితాలో ఖర్గే, సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ పేర్లు
- స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్, కన్హయ్య కుమార్‌కు కూడా చోటు

# కమలానికి పరీక్ష

- ఎన్నికల ప్రచారంలో కీలక నేతల మధ్య సమన్వయంపై సందేహాలు
- గెలిచినా ఓడినా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిదే బాధ్యత అన్నట్టుగా పరిస్థితి
- ఏపీ ప్రాంతంవారి ఓట్ల కోసం కమలం నేతల ప్రత్యేక వ్యూహాలు
- అంతర్గతంగా బీజేపీకి ఎన్డీయే మిత్రులు టీడీపీ, జనసేన మద్దతు



**హైదరాబాద్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీల మధ్య త్రిముఖ పోరు జరుగుతోంది. నామినేషన్ల పర్వం ముగియడంతో బరిలో నిలిచిన పార్టీలు, అభ్యర్థుల బలాబలాలు, ఇతర అంశాలు చర్చకు వస్తున్నాయి. వచ్చేనెల 11న పోలింగ్ జరగనుంది. ప్రచారానికి ఇంకా సమయం ఉండటంతో ఓటర్లను ఆకట్టుకునే వ్యూహాలకు అన్ని పార్టీలు పదునుపెడుతున్నాయి. ఇలాంటి కీలక పరిస్థితుల్లో పార్టీ అభ్యర్థి గెలుపునకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలంతా సమన్వయంతో కలిసి పనిచేస్తారా లేదా అన్నదే బీజేపీలో పెద్ద ప్రశ్నగా మారింది. పార్టీలో నాయకుల మధ్య సమన్వయం ఉందని చెప్పుకోవడానికి ఈ ఎన్నిక మంచి అవకాశంగా నాయకత్వం భావిస్తోంది. ఎన్నికల ప్రచారంలో ముఖ్యనేతలు ఎక్కువ సంఖ్యలోనే పాల్గొంటున్నా.. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందా లేదా అన్న సందేహాలు పార్టీ నాయకుల్లో వ్యక్తమౌతున్నాయి. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే భారమంతా ఆయనపైనే పడుతోంది. పార్టీ గెలిచినా ఓడినా బాధ్యత అంతా కిషన్‌రెడ్డిదే అనే ప్రచారం పార్టీలో సాగుతోంది. దీంతో కిషన్‌రెడ్డి ఈ ఎన్నికను సవాల్‌గా - మిగతా3లో



## స్వేచ్ఛా వాణిజ్యం
# బలోపేతం

- ఆసియాన్ దేశాలకు ప్రధాని మోదీ పిలుపు
- స్వేచ్ఛా విపణితో భారత్, ఆసియాన్ దేశాల ప్రజలకు ఎంతో ప్రయోజనకరం
- సుస్థిరాభివృద్ధికి భారత్–ఆసియాన్ భాగస్వామ్యమే గట్టి పునాది
- ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో వర్చువల్‌గా ప్రసంగించిన ప్రధాని



## జేడీయూలో
# 'రెబల్స్' ట్రబుల్

- ఇద్దరు మాజీ మంత్రులు సహా 16 మందిపై వేటు
- పార్టీకి చెందిన పలువురు నేతలు ఆయా స్థానాల్లో సొంత కూటమి అభ్యర్థులపైనే పోటీకి దిగారు.
- రెండు రోజుల వ్యవధిలో 16 మందిపై బహిష్కరణ వేటు
- ఓ సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఇద్దరు మాజీ మంత్రులు ఈ జాబితాలో ఉన్నారు.

# నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రైవేట్ కాలేజీల ఆందోళన
- నవంబర్ 3 నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చిన సమాఖ్య
- ప్రభుత్వం నుంచి రూ. 900 కోట్లు రావాల్సి ఉందని వెల్లడి
- నవంబర్ 1 లోగా బకాయిలు చెల్లించాలని ప్రభుత్వానికి డెడ్‌లైన్
- మంత్రులు పట్టించుకోవడం లేదన్న సమాఖ్య ఛైర్మన్ రమేశ్ బాబు
- బకాయిలు చెల్లించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిక



# మరో ప్రైవేటు స్లీపర్ బస్సులో మంటలు.. తప్పిన పెను ప్రమాదం



**లక్నో:** యూపీకి చెందిన ఓ ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డబుల్ డెక్కర్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు వ్యాపించినప్పటికీ డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పింది. ఆదివారం(అక్టోబర్ 26వ తేదీ) ఉదయం ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ వేపై వెళుతున్న సమయంలో ఓ ఏసీ స్లీపర్ బస్సు టైర్ల కింద నుంచి మంటలు చెలరేగాయి. దీన్ని గమనించిన డ్రైవర్.. వెంటనే బస్సును ఆపేసి ప్రయాణికుల్ని కిందకు దించేశాడు. అదే సమయంలో పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకుని మంటల్ని అదుపు చేశారు. డ్రైవర్ అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రాణనష్టం కానీ, గాయాల బారిన పడటం కానీ జరగలేదన్నారు. ఈ ఘటన ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా వస్తున్న సమయంలో జరిగినట్లు తెలిపారు. ఆ సమయంలో 39 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. టోల్ ప్లాజాకు 500 మీటర్ల దూరంగా ఉండగా బస్సులో మంటలు వ్యాపించినట్లు పేర్కొన్నారు. బస్సు టైర్ల కింద నుంచి మంటలు రావడంతో దాన్ని రోడ్డుపైనే నిలిపేసిన డ్రైవర్ జగత్ సింగ్ చాలా చాక్యంగా వ్యవహరించినట్లు పోలీసులు ప్రశంసించారు. ఈ ప్రమాదం కారణంగా ఎక్స్‌ప్రెస్ వేపై చాలా సేపు ట్రాఫిక్ స్తంభించిందని, బస్సును అక్కడ నుంచి తొలగించిన తర్వాత ట్రాఫిక్ మళ్లీ యథావిధికి వచ్చినట్లు పేర్కొన్నారు పోలీసులు.

# మణిపూర్‌లో పలు ఇళ్లు దగ్ధం


## సరిహద్దు దాటి మంటలు ఆర్పిన మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది





**ఇంఫాల్:** సరిహద్దు ప్రాంతంలో పలు ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు మరింతగా వ్యాపించడంతో ఫైర్ సిబ్బందికి కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సరిహద్దులు దాటి వచ్చారు. మంటలు ఆర్పేందుకు సహకరించారు. భారత్, మయన్మార్ సరిహద్దు సమీపంలో ఉన్న మణిపూర్‌లోని టెంగ్నౌపాల్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మోరే నగరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ముస్లిం బస్తీలో పది ఇళ్లు దగ్ధమయ్యాయి. మంటలు, పొగలు దట్టంగా వ్యాపించాయి. కాగా, మణిపూర్ రాష్ట్ర అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, కమాండోలు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. స్థానికులతో కలిసి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయితే మంటలు మరింతగా వ్యాపించడాన్ని మయన్మార్ అగ్నిమాపక దళం సిబ్బంది గమనించారు. అగ్నిమాపక వాహనాలతో అంతర్జాతీయ సరిహద్దు దాటి మోరే చేరుకున్నారు. దగ్ధమవుతున్న ఇళ్ల మంటలను అదుపు చేసేందుకు సహకరించారు. మరోవైపు మయన్మార్ అగ్నిమాపక సిబ్బంది సహకారాన్ని మణిపూర్ పోలీస్ అధికారి కొనియాడారు. ఆ దేశ ఫైర్ బృందాలు సకాలంలో చేరుకోకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉండేదని అన్నారు. ఇలా ఆకస్మికంగా సరిహద్దులు దాటి సహకరించడం అరుదైన సంఘటన అని పేర్కొన్నారు. అగ్ని ప్రమాద బాధితులను సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు చెప్పారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆస్తి నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు వివరించారు. కాగా, ఇండో-మయన్మార్ ఫ్రెండ్‌షిప్ గేట్ వెంబడి ఉన్న మోరే నగరం ఇరు దేశాల మధ్య కీలకమైన వాణిజ్య కేంద్రం. అయితే కరోనా మహమ్మారి, మయన్మార్‌లో నెలకొన్న అశాంతి కారణంగా 2020 మార్చి నుంచి అక్కడ వాణిజ్య కార్యకలాపాలు నిలిచిపోయాయి.

# స్వేచ్ఛా వాణిజ్యం బలోపేతం



**కౌలాలంపూర్/న్యూఢిల్లీ:** ఇష్టారీతిగా వ్యవహరిస్తూ అన్ని దేశాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల సుత్తితో మోదుతున్న వేళ ఆసియాన్ దేశాలతో బంధంపై భారత్ దృష్టి సారించింది. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బలోపేతమే లక్ష్యంగా భారత్ ముందుకెళ్తుందని ప్రధాని మోదీ ప్రకటించారు. అనిశ్చిత పరిస్థితుల్లోనూ ప్రపంచ సుస్థిరతకు, ప్రగతికి భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం శక్తివంతమైన పునాదిగా మారుతోందని మోదీ వ్యాఖ్యానించారు. మలేసియాలోని కౌలాలంపూర్ నగరంలో ఆదివారం ప్రా రంభమైన ఆసియాన్ శిఖరాగ్ర సదస్సులో మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం పెను ముప్పుగా పరిణమించిందని, దీనిని ఎదుర్కొనేందుకు అందరం సమైక్యంగా ఉండాల్సిన అవసరం ఏర్పడిందని మోదీ అన్నారు. ఆసియాన్-ఇండియా ట్రేడ్ ఇన్ గూడ్స్ అగ్రిమెంట్(ఏఐటీఐజీఏ)ను వీలైనంత త్వరగా సమీక్షించాలని మోదీ అభిలషించారు. మోదీ ప్రసంగ వివరాలను తర్వాత భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. "ఏఐటీఐజీఏ ఒప్పందం 15 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చింది. ఇప్పుడు భారత్%-%ఆసియాన్ దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బలోపేతమైతే ఇరు దేశాల ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతారు. ప్రాంతీయ సహకారం సైతం ఇనుమడిస్తుంది"అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా ఆసియాన్, భారత్‌ల ఆర్థిక ప్రగతికి బాటలువేసే కీలకమైన సుస్థిర పర్యాటకంపై ఇరువర్గాలు ఒక ప్రకటన విడుదలచేశాయి. "ఇండో%-%పసిఫిక్‌లో ఆగ్నేయాసియా దేశాల సమాఖ్య(ఆసియాన్) కూటమికి భారత్ గట్టి మద్దతు దారుగా నిలుస్తోంది. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (2026%-%2030) అమలు కోసం ఆసియాన్%-%భారత్ ప్లాన్ ఆఫ్ యాక్షన్‌కు మద్దతు పలుకుతున్నాం. త్వరలో రెండో ఆసియాన్%-%భారత్ రక్షణ మంత్రుల సమావేశం, రెండో ఆసియాన్%-%భారత్ నౌకావిన్యాసాలు జరుపుదాం"అని మోదీ అన్నారు.

### నాలుగో వంతు మనమే

"విశ్వమానవాళిలో నాలుగో వంతు జనాభాకు భారత్, ఆసియాన్ దేశాలే ప్రాతినిధ్యంవహిస్తున్నాయి. జనాభాను మాత్రమే కాదు మనం అత్యంత చరిత్రాత్మకమైన ఒప్పందాలు, విలువల బంధాలతో పెనవేసుకుపోయా. గ్లోబల్ సౌత్‌లో మనం కలిసి ముందడుగువేస్తున్నాం. కేవలం వాణిజ్య భాగస్వాములం కాదు సాంస్కృతిక సహచరులం. భారత్ అవలంభిస్తున్న యాక్ట్ ఈస్ట్ పాలసీకి ఆసియాన్ అనేది పునాదిరాయి. ఆసియాన్ లక్ష్యాలకు, ఇండో%-%పసిఫిక్ విషయంలో ఆసియాన్ వైఖరికి భారత్ ఎల్లవేళలా పూర్తిస్థాయిలో మద్దతు పలుకుతోంది. ఒడిదుడుకుల కాలంలోనూ భారత్-ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం అనేది సుస్థిరాభివృద్ధిని కొనసాగించింది. ఈ బలమైన బంధమే యావత్ ప్రపంచ సుస్థిరాభివృద్ధి, ప్రగతికి కొత్త అంకురార్పణ చేస్తోంది. భారత్, ఆసియాన్ రెండూ విద్య, పర్యాటకం, శాస్త్రసాంకేతిక, ఆరోగ్య, శుద్ధ ఇంధనం, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మరింత బలమైన పరస్పర సహకారాన్ని పెంపొందించుకుంటున్నాయి. ఇకమీదట సైతం సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించుకునేందుకు కలిసి పనిచేస్తాం. భారత, ఆసియాన్ ప్రజల మధ్య సత్సంబంధాలను పెంచుతాం. ఇందుకోసం భుజం భుజం కలిపి పనిచేసేందుకు భారత్ కట్టుబడి ఉంది. ఆసియాన్ పవర్ గ్రిడ్ కార్యక్రమం కోసం 400 నిపుణులకు పునరుత్పాదక ఇంధన రంగంలో శిక్షణనిప్పిస్తాం "అని మోదీ అన్నారు.

### సవాళ్లు ఎదురవుతున్నా..

అంతర్జాతీయంగా సవాళ్లు ఎదురవుతున్నా డిజిటల్ సమ్మిళిత వృద్ధి, ఆహార భద్రత, సరకు రవాణా గొలుసు వంటి అంశాల్లో ఆసియాన్ దేశాలు సమష్టిగా పోరాడుతూ ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు ఇతివృత్తమైన 'సమ్మిళిత సుస్థిరత'భావనను శిఖరాగ్రాలపై నిలిపాయి. ఆసియాన్ దేశాల ప్రాధాన్యతలను మద్దతు పలుకుతూనే ఆసియాన్ దేశాలను ఇలాగే సమష్టిగా కలిపి ఉంచేందుకు భారత్ కృషిచేస్తుంది. ఆపత్కాలంలో ఆసియాన్ దేశాలను ఆదుకునేందుకు భారత్ సదా ఆపన్నహస్తం అందించింది. మనవతా సాయం, విపత్తు సాయం, సముద్రయాన భద్రత, సాగరసంబంధ వాణిజ్యాభివృద్ధికి భారత్ అండగా నిలబడుతుంది. 2026 ఏడాదిని 'ఆసియాన్%-%భారత్ సముద్ర సహకార సంవత్సరం'గా ప్రకటిస్తున్నాం"అని మోదీ చెప్పారు.

# రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం.. 'బూరెవెస్ట్‌నిక్' పరిధి అపరిమితం



రష్యా అమ్ములపొదిలో మరో సరికొత్త అస్త్రం వచ్చి చేరింది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపు కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. కాగా రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ ఆ విన్యాసాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని సైనికాధికారులు ఆయనకు తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు. సుమారు 10 వేల మందికిపైగా ఉక్రెయిన్ సైనికులను తాము చుట్టుముట్టామని గెరాసిమోవ్ తెలిపారు. 31 బెటాలియన్లతో కూడిన ఉక్రెయిన్ సాయుధ దళాల బృందాన్ని తాము అడ్డుకున్నామని చెప్పారు.

## మావోయిస్టు పార్టీకి ఎదురుదెబ్బ..



రాయ్‌పూర్: మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ. ఆదివారం మరో 21 మంది మావోలు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, మావోయిస్టులు కుయెమారి/కిస్కోడో ఏరియా కమిటీ, కేశ్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందినవారు. వీరిలో డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేశ్ ఉన్నారు. ఆయుధాలతో సహా లొంగిపోయిన మావోయిస్టుల్లో నాలుగు మంది డివిజన్ స్థాయి కమాండర్లు, తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు ,ఎనిమిది మంది పార్టీ సభ్యులుగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇక 21 మంది మావోయిస్టుల్లో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులున్నారు. లొంగిపోయిన మావోయిస్టులు మూడు ఏకే-47 రైఫిళ్లు,నాలుగు ఎస్‌ఎల్‌ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఆరోనంబర్ 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, ఒక బీజీఎల్ ఆయుధాన్ని సరెండర్ చేసినట్లు బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

## నేడు ఈసీ ప్రెస్‌మీట్..

బిహార్ తరహాలోనే దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. ఈ నెల 27న సాయంత్రం 4.45 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించింది. తొలిదశలో భాగంగా 10-15 రాష్ట్రాల్లో 'ఎస్ఐఆర్' నిర్వహణపై సోమవారం ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. వచ్చే ఏడాది ఎన్నికలకు వెళ్లనున్న తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరిలు ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. 'ఎస్ఐఆర్' కార్యక్రమానికి రాష్ట్రాల సీఈవోలు సన్నద్ధం కావాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే. దిల్లీలో నిర్వహించిన సీఈవోల సమావేశంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈ మేరకు సూచనలు జారీ చేశారు. 'ఎస్ఐఆర్'పై అనుమానాలను నివృత్తి చేశారు. అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితులను తెలుసుకున్నారు. దేశంలోని చాలావరకు రాష్ట్రాలు 2002-04 మధ్యకాలంలో ఓటరు జాబితాల సమగ్ర సవరణ చేపట్టాయి. నకిలీ ఓటర్లను తొలగించడంతోపాటు ఓటరు జాబితాల సమగ్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ చర్యలు ప్రారంభించినట్లు ఈసీ చెబుతోంది. బిహార్‌లో ఎన్నికలకు ముందు ఈ ప్రక్రియ నిర్వహించడంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అయితే.. బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టే రాజ్యాంగబద్ధమైన అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూసుకోవాలని సూచించింది.

## బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## జేడీయూలో 'రెబల్స్' ట్రబుల్



బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అధికార జేడీయూకు రెబల్స్ వ్యవహారం తలనొప్పిగా మారింది. పార్టీకి చెందిన పలువురు నేతలు ఆయా స్థానాల్లో సొంత కూటమి అభ్యర్థులపైనే పోటీకి దిగారు. దీంతో ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధిష్ఠానం.. రెండు రోజుల వ్యవధిలో 16 మందిపై బహిష్కరణ వేటు వేసింది. ఓ సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు ఇద్దరు మాజీ మంత్రులు ఈ జాబితాలో ఉన్నారు. భాగల్‌పూర్ జిల్లా గోపాల్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే నరేంద్ర నీరజ్ ఎలియాస్ గోపాల్ మండల్ ఆ స్థానం వరుసగా నాలుగుసార్లు గెలిచారు. అయితే.. ఈసారి పార్టీ తనకు టికెట్ ఇచ్చే అవకాశం లేదని తెలుసుకున్న ఆయన ఇటీవల పట్నాలోని సీఎం నీతీశ్ కుమార్ నివాసం ఎదుట ధర్నాకు దిగారు. చివరకు నిరాశే ఎదురుకావడంతో.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. మాజీ మంత్రులు శైలేశ్ కుమార్, హిమ్‌రాజ్ సింగ్ సైతం ఆయా స్థానాల నుంచి స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ ప్రసాద్ యాదవ్, శ్యామ్‌బహదూర్ సింగ్, సుదర్శన్ కుమార్, మాజీ ఎమ్మెల్సీలు సంజయ్ ప్రసాద్, రణ్‌విజయ్ సింగ్, సంజీవ్ శ్యామ్ సింగ్‌లపైనా జేడీయూ చర్యలు తీసుకుంది. ఈ నేతలు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని, సిద్ధాంతాలను ఉల్లంఘించారని జేడీయూకు చెందిన ఓ సీనియర్ నేత ఆరోపించారు. అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా వారు పనిచేస్తున్నట్లు తెలిపారు. 243 అసెంబ్లీ స్థానాలు కలిగిన బిహార్‌లో ఎన్డీయే కూటమిలో భాగంగా జేడీయూ 101 స్థానాల్లో పోటీ చేస్తోంది. వచ్చే నెల 6న, 11న రెండు విడతల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# కమలానికి పరీక్ష

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం కిషన్‌రెడ్డి మార్గదర్శనంలోనే ఎన్నికల ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు పలు కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు. డివిజన్లవారీగా ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేపడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డికి 25 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కూడా ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వటంతో ఈసారి కచ్చితంగా మెరుగైన ప్రదర్శన చూపడంతోపాటు గెలుపు వాకిట నిలిచే అవకాశాలు కొట్టిపారేయలేమని కమలం నేతలు అంటున్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ అభ్యర్థుల ఇమేజ్.. నియోజకవర్గంలో దీపక్‌రెడ్డికి ఉన్న పరిచయాలను బేరీజు వేస్తే బీజేపీ గెలుపు కష్టమేమీ కాదన్న ఆశాభావంతో ఆ పార్టీ నేతలున్నారు.

**ఏపీ ప్రాంత ఓట్లకు గాలం...**

ఈ నియోజకవర్గ పరిధిలో ఆంధ్ర ప్రాంతానికి చెందినవారి ఓట్లు కూడా గణనీయంగా ఉండడంతో ఆ ఓట్లపై కన్నేసినట్టు



పార్టీ వర్గాల సమాచారం. పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీఎన్‌వీ మాధవ్, మాజీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులున్నారు. వీరి ద్వారా ఆంధ్ర ప్రాంత ఓటర్లను ఆకర్షించేలా ప్రత్యేక ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేసినట్టు తెలుస్తోంది. వారి ఓట్లను వేయించుకోగలిగితే విజయావకాశాలు మెరుగవుతాయనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఈ దిశలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. వివిధ కులాలు, వర్గాల ముఖ్యనేతలు, సంఘాలు, ప్రభావం చూపే వారిని తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. తమ పార్టీల్లోని ఆయా సామాజికవర్గాల ముఖ్యనేతల ద్వారా ఓటర్లను ఆకర్షించే ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. గతంలో ఇక్కడ టీడీపీ ప్రాబల్యం ఉండగా... ఇప్పుడు ఆ పార్టీ పోటీలో లేకపోవడంతో టీడీపీ కార్యకర్తలు, సానుభూతిపరుల ఓట్ల కోసం బీజేపీ ప్రయత్నాలు తీవ్రతరం చేసింది. బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తోందని పైకి చెబుతున్నా.. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలుగా ఉన్న టీడీపీ, జనసేనలు బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చే అవకాశాలు లేకపోలేదనే ప్రచారం జరుగుతోంది.

# 'స్థానిక' పోరు మరింత ఆలస్యం

-మొదటిపేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినందున, ఎన్నికల నిర్వహణకు సర్కార్ తర్జన భర్జన పడుతోంది. ఏదేమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలు తీవ్ర ఆలస్యం అవుతున్నందున బీసీల్లో ఉత్కంఠ కొనసాగుతుండటంతో పాటు గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి.

**పదవీకాలం ముగిసి**

పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. రాష్ట్రంలోని 12,769 పంచాయతీలకు 2019 జనవరిలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జనవరి 31న సర్పంచిల పదవీకాలం ముగిసింది. రాష్ట్రంలోని 539 జెడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీలకు 2019 మే నెలలో ఎన్నికలు జరిగాయి. గతేడాది జులై 3న మండల పరిషత్, జులై 4న జిల్లా పరిషత్‌ల పాలక మండళ్ల పదవీకాలం ముగిసింది. రాష్ట్రంలోని పది కార్పొరేషన్లు, 118 మున్సిపాల్టీలకు 2020లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 26న వాటి పదవీకాలం కూడా ముగిసింది.

**సమస్యలు పేరుకుపోతున్నాయి**

పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల ఎన్నికలు నిర్వహించలేక పోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, మంచినీరు వంటి సమస్యలు పేరుకుపోతున్నాయి. మరోవైపు కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు కూడా నిలిచిపోయాయి. తెలంగాణకు గ్రామీణ స్థానిక సంస్థలకు 2021 నుంచి 2026 వరకు 7,201 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. ఎన్నికలు జరగకపోవడంతో గత ఆర్థిక సంవత్సరం రావాల్సిన రూ.1514 కోట్లను కేంద్రం నిలిపివేసింది.

స్థానిక సంస్థల ఎన్నికలు : గ్రామ పంచాయతీల ఎన్నికలకు నిర్వహణకు హైకోర్టు విధించిన గడువు గత నెల 30కే ముగిసింది. సరిగ్గా ఒక రోజు ముందు నోటిఫికేషన్ ఇచ్చిన రాష్ట్ర ఎన్నికల సంఘం, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో నిలిపివేసింది. నోటిఫికేషన్‌ను నిలిపివేయడాన్ని సవాల్ చేస్తూ




ఎన్నికలు నిర్వహించాలంటూ హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషన్‌పై ఈ నెల 17న విచారణ జరిపిన హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో రెండు వారాల్లో చెప్పాలని ప్రభుత్వాన్ని, ఎస్ఈసీని ఆదేశించి నవంబరు 3కు వాయిదా వేసింది. ఆ రోజున విచారణ పరిణామాలను పరిశీలించి నవంబరు 7న స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించాలని కేబినెట్ రెండు రోజుల క్రితం నిర్ణయించింది.

తేలని రిజర్వేషన్అంశం : మరోవైపు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం తేలడంలేదు. బిల్లులు రాష్ట్రపతి, గవర్నర్ వద్ద పెండింగులోనే ఉన్నాయి. జీవో 9 చట్టబద్ధత హైకోర్టులో తేలేందుకు నెలల సమయం పట్టే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం చేయడం మంచిది కాదని పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు. ఎన్నికలు ఆలస్యమైతే సాధారణ ప్రజలతోపాటు పార్టీ కార్యకర్తల్లోనూ అసహనం పెరగవచ్చునని వివరించినట్లు తెలుస్తోంది.

**మరోమార్గం కనిపించడం లేదు**

అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలంటే పాత రిజర్వేషన్లతో వెళ్లడం తప్ప మరోమార్గం కనిపించడం లేదు. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో పలువురు నేతలు సూచిస్తున్నారు. అయితే దాని వల్ల బీసీల నుంచి ప్రతిస్పందన ఎలా ఉంటుందని బేరీజు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక ముగిసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం ఉత్తమమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దానివల్ల మంత్రులు, సీనియర్ నేతలు జూబ్లిహిల్స్‌పై పూర్తిస్థాయి దృష్టి సారించేందుకు వీలుంటుందని కూడా ఆలోచిస్తున్నారు.

### బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా..

# రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

నేను కేటీఆర్.. కేసీఆర్‌తో మాట్లాడి రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా పైకి రావడానికి సంపూర్ణమైన బాధ్యత తీసుకుంటానని హరీశ్‌రావు తెలిపారు. ఆరోజు మీరు అడగకపోయినా హైదరాబాద్‌లో వడ్డెర సంఘానికి కేసీఆర్ ఎకరం భూమి ఇచ్చిందని గుర్తుచేశారు. కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్‌లో వడ్డెర ఆత్మగౌరవ భవనానికి స్థలాలను కేటాయించిందని చెప్పారు. దాని నిర్మాణానికి డబ్బులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎక్కడా కొత్త స్కీమ్ పెట్టింది లేదు కొత్త భవనం కట్టింది లేదని విమర్శించారు. కేసీఆర్ కట్టిన ఫ్లైఓవర్లకు, బిల్డింగ్ లకు రిబ్బన్లు కట్ చేసుడు.. కేసీఆర్ పెట్టిన స్కీములను కటింగ్ చేసుడు చేస్తుండని అన్నారు. కేసీఆర్ కిట్టు, బతుకమ్మ చీర, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ అన్ని పథకాలకు కత్తెర పెట్టిండని మండిపడ్డారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో యాదవులకు, కురుమలకు ఆత్మగౌరవ భవనాలను హైదరాబాద్‌లో నిర్మించామని చెప్పారు. రేవంత్ రెడ్డి.. ఒక రూపాయి అయినా బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు ఇచ్చావా అని హరీశ్‌రావు విమర్శించారు.రేవంత్ రెడ్డికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ ప్రారంభించిన బీసీ ఆత్మగౌరవ భవనాలకు నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వడ్డెర సమాజం రాజకీయంగా, ఆర్థికంగా పైకొచ్చే విధంగా బీఆర్‌ఎస్ పార్టీ, కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని




తెలిపారు. వడ్డెర అంటే బండ జాతి, మొండి జాతి, మాట తప్పని జాతి అని హరీశ్‌రావు అన్నారు.

జూబ్లీహిల్స్‌లో మాగంటి సునీతమ్మ భర్తను కోల్పోయి చిన్నపిల్లలు ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. గోపీనాథ్ చనిపోతే ఆ కుటుంబాన్ని అనాథలుగా వదిలేయమంటారా అని ప్రశ్నించారు. భర్త చనిపోతే ఏడ్చిన ఆడపడుచుని కాంగ్రెస్ నాయకులు అవహేళన చేశారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరి ఓటు 11వ తారీఖు రోజు పోలింగ్ బూత్‌కు పోయి సునీతమ్మకు ఓటు వేయాలన్నారు. కారు మీద ఓటు గుద్దితే రేవంత్ రెడ్డి గువ్వ గుయ్యిమనాలన్నారు.

## నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇంటికి బుల్డోజర్

-మొదటిపేజీ తరువాయి

మంత్రి బిడ్డ బయటకు వచ్చి తుపాకీ ఇచ్చింది రేవంత్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి అని చెప్పారు.. మంత్రి భర్త తుపాకీ ఇచ్చారని పోలీసులు అంటున్నారు. రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోంది'అని అన్నారు. తుపాకీ రోహిన్‌రెడ్డి పెట్టిండా.. సుమంత్ పెట్టిండా అని ప్రశ్నించారు. అలీబాబా దొంగల ముఠాలా పాలన తయారైందన్నారు. లిక్కర్ బాటిల్స్ స్టిక్కర్ కాంట్రాక్ట్ కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీ పడ్డారని, ఎవరికీ చెప్పలేక ఐఏఎస్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మలేదని, ఓఆర్ఆర్ లోపల కాంగ్రెస్‌కు ఒక్క సీటూ రాలేదన్నారు. హైడ్రాలో పేదవాళ్లకు మాత్రమే రూల్స్ ఉంటాయని, పెద్దవాళ్లకు రూల్స్ ఉండవన్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబం, తమ్ముళ్లు, మంత్రులు దోచుకోవడంపై దృష్టి పెట్టారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చరిత్ర మీకు తెలుసునని, రౌడీషీటర్లు, నేరచరిత్ర, బెదిరింపులకు పాల్పడే వాళ్లను గెలిపిస్తారా? అన్నారు. కారు కావాలో.. బుల్డోజర్ కావాలో ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బుల్డోజర్ ఇంటికి వస్తుందన్నారు.

**మైనార్టీలకు ప్రాతినిధ్యమేదీ?**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రగతిని, రెండేళ్ల కాంగ్రెస్ మోసాల పాలనను చూసి ప్రజలు జూబ్లీహిల్స్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మైనార్టీ ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో తొలిసారి వచ్చిందన్నారు. ఓవైపు ముఖ్యమంత్రి సెక్యులర్ ప్రభుత్వం అంటూనే మైనార్టీలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణలో లోపాయికారిగా పని చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని, ఈ విషయంపై రాహుల్‌గాంధీ ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం స్వయంగా ముఖ్యమంత్రితోపాటు ఆయన మంత్రులకూ లేదని ఎద్దేవాచేశారు. జూబ్లిహిల్స్‌లో రౌడీ కుటుంబానికి చెందిన వారికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని, లోపాయికారిగా ఓ ప్రాంతీయ పార్టీతో పొత్తుపెట్టుకుందని ఆరోపించారు.

# ముగ్గురికీ సవాలే!



**హైదరాబాద్:** వచ్చే నెల 11న జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీల్లోని ముగ్గురు ముఖ్య నేతలకు ప్రతిష్టాత్మకంగా మారింది. తమ పార్టీని గెలిపించే బాధ్యత వీరి భుజస్కంధాలపై ఉంది. దీంతో ముగ్గురూ ఈ ఎన్నికను ఆషామాషీగా తీసుకోవడం లేదు. తమకిది ఓ సవాల్‌గా భావించి సత్తా చాటుకోవాలనుకుంటున్నారు. అంతేకాదు, వారికీ ఎన్నిక చాలా అవసరమని.. వారి నాయకత్వానికి లిట్మస్‌టెస్ట్‌గా మారనుందని రాజకీయ పరిశీలకులు సైతం భావిస్తున్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డికి ఎంతో కీలకం**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు ఎంతో అవసరం. ఎందుకంటే ఆయన అధికారంలోకి వచ్చాక దాదాపు రెండేళ్లకు జరుగుతున్న ఎన్నిక కావడంతో ఆయన పని తీరుకు గీటురాయి కానుంది. ఆయన పాలన తీరుకు ప్రజలిచ్చే తీర్పుగానే చాలామంది భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక కంటోన్మెంట్‌కు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలిచినప్పటికీ, రేవంత్ సీఎం అయ్యాక స్వల్ప సమయంలోనే ఆ ఎన్నిక జరిగినందున దానిని ఆయన పనితీరుకు నిదర్శనమనలేదు. ఇప్పుడు మాత్రం ఆయన పాలనకు ప్రజలిచ్చే మార్కులుగా పరిగణిస్తున్నారు. 2023లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ ఉప ఎన్నిక జరుగుతుండటం తెలిసిందే. ఈ సీటును గెలుచుకుంటే నగరంలోనే సీఎంతో పాటు పార్టీ పట్టు బలపడుతుంది. అంతే కాదు.. రేవంత్‌రెడ్డి మోడల్(వెల్ఫేర్ండెవలప్‌మెంట్)కు విలువ పెరుగుతుంది. ఓటమి ఎదురైతే, అమలు కాని హామీలు (మహిళలకు నెలకు రూ.2500, తులం బంగారం తదితర స్కీమ్స్) ఇచ్చారనే పేరు మూటగట్టుకోవాల్సి వస్తుంది. ప్రజల నుంచి విమర్శల దాడి మరింత తీవ్రమవుతుంది. గెలిస్తే రాష్ట్రవ్యాప్తంగానూ ఉత్సాహంతో లోకల్‌బాడీ ఎన్నికలకు పార్టీకి మంచి బూస్ట్‌గా మారనుంది.

**కేటీఆర్‌కు సర్వైవల్ టెస్ట్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జూబ్లీహిల్స్‌లో గెలుపు ఎంతో అవసరం. తమ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో ఒక రకంగా చెప్పాలంటే 'సర్వైవల్ టెస్ట్'. గెలిస్తే, కేటీఆర్ ప్రో%-%అర్బన్ ఇమేజ్ (యువత, ఐటీ సెక్టార్) బలపడుతుంది. కేటీఆర్ ప్రచారం చేస్తున్న బుల్డోజర్ రాజ్, హైడ్రా డెమాలిషన్స్, పవర్ కట్స్ వంటి వాటికి ప్రజలు మద్దతిచ్చారని భావించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఫెయిలయిందని చెప్పేందుకూ ఇంతకు మించిన అవకాశం లేదు. కేటీఆర్ రాజకీయ సామర్థ్యానికీ నిదర్శనంగా మారనుంది. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితమైనప్పటి నుంచీ పార్టీ వ్యవహారాలన్నీ కేటీఆరే చూస్తున్నారు. పార్టీ ఫ్యూచర్‌కు కూడా కీలకం. ఇప్పటికే గ్రేటర్ పరిధిలోని పలువురు నేతలు పార్టీని వీడారు. ఓటమిపాలైతే పార్టీలో మిగిలే వారు బహుశా ఉండకపోవచ్చు. కేటీఆర్ లీడర్ ష్పైనా ప్రశ్నలు వెల్లువెత్తే అవకాశముంది. అందుకే కేటీఆర్ సైతం వీటిని తేలిగ్గా తీసుకోలేదు. బూత్‌స్థాయి నేతలతో సమావేశమవుతున్నారు. డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ విజయయాత్ర తిరిగి ఇక్కడి నుంచే అని చెబుతున్నారు. గెలిస్తే సక్సెస్ స్టార్‌గా కేటీఆర్ నిలుస్తారు.

**కిషన్‌రెడ్డికి అవశ్యం..**

బీజేపీ అభ్యర్థి గెలవడం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి అవసరం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ కిషన్‌రెడ్డి గెలిచిన సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోనే ఉంది. ఓడితే పార్టీ దిగజారుతుంది. ఇప్పటికే పార్టీ బహిష్కృత నేత రాజాసింగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తారా? బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? అంటూ ఎద్దేవా చేశారు. కిషన్‌రెడ్డి ఎన్నిసార్లు కేంద్రమంత్రి అయినప్పటికీ హైదరాబాద్‌కు చేసిందేమీలేదని ప్రతిపక్ష పార్టీలు ఇప్పటికే విమర్శిస్తున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఈ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి బీజేపీకి వచ్చినన్ని ఓట్లకన్నా ఓట్లు పెరిగితే గుడ్డిలో మెల్ల. ఇంకా తగ్గితే కిషన్‌రెడ్డి ఇమేజ్ దిగజారుతుంది.

# సంపాదకీయం

## అప్పు చేసి పప్పుకూడు ? తెలుగు రాష్ట్రాల ప్రజల స్టైల్

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 11 ఏళ్లుపూర్తయింది. తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఏర్పడగా, ఆంధ్రప్రదేశ్ అప్పులు, కుప్పలు లేని రాష్ట్రంగా ఏర్పడింది. ఈ రెండు రాష్ట్రాలు దేశంలో అప్పుల భారం ఎక్కువగా ఉన్న తొలి స్థానాల్లో నిలిచాయి.ఏది కావాలన్నా ముందు అప్పు చేసెయ్ అన్నట్లుగా మారిపోయింది తెలుగు రాష్ట్రాల ప్రజల లైఫ్ స్టైల్. దేశంలోనే అత్యధికంగా అప్పులు చేస్తున్న ప్రజల్లో తెలుగు రాష్ట్రాల ప్రజల ముందున్నారు. 2020-21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో ఉన్నారు. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే లో ఈ విషయం వెల్లడి అయింది. ఏపీ 1వ స్థానం, తెలంగాణ 2వ స్థానాల్లో నిలిచాయి. అయితే, ఫైనాన్షియల్ ఇన్క్లూజన్లో ఏపీ 92.3% తో రెండో స్థానంలో, కర్ణాటక 95.9% తో మొదటి స్థానంలో ఉంది. తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలోకి చేరారు. ఈ విధంగా, దేశంలోని పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉంది. సామాజిక వర్గాల వారీగా పరిశీలిస్తే, ఓబీసీలులో 16.6% మంది అప్పుల ఊబిలో ఉంటే, గిరిజనులులో 11% మాత్రమే అప్పుల భారం తేలిందని నివేదిక పేర్కొంది. కుటుంబం పెద్దదైనా, చిన్నదైనా అప్పుల భారం వేరుగా ఉంటుంది. చిన్న కుటుంబాలు ఎక్కువ అప్పుల భారం మోస్తున్నాయి, పెద్ద కుటుంబాలపై అప్పుల ప్రభావం తక్కువగా ఉంది. దక్షిణాది రాష్ట్రాల్లో సగటున 92.1% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 31.8% మంది అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి తక్కువ, 80.2% మంది ఫైనాన్షియల్ ఇన్క్లూజన్ పరిధిలో ఉండగా, 7.4% మందికే అప్పుల భారం ఉంది.హైదరాబాద్‌ను పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ప్రకటించిన ఆంధ్రప్రదేశ్‌కు పెద్దగా ప్రయోజనం కలగలేదు. తెలంగాణ మాత్రం హైదరాబాద్ రాజధాని కారణంగా భారీగా ఆదాయం పొందుతోంది. ఇక ఏపీ రాజధాని లేని రాష్ట్రంగానే మిగిలిపోయింది. అయితే 11 ఏళ్లలో పాలకులు రాష్ట్రాల అభివృద్ధి, సంక్షేమ పథకాల పేరుతో చేసిన అప్పులతో ఇప్పుడు రెండు రాష్ట్రా?టలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. ఇదే సమయంలో తెలుగు ప్రజలు కూడా అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నారు. ఆర్థిక వెసులుబాటు ఉన్నా అప్పులు కూడా పెరుగుతన్నాయి. కేంద్ర గణాంకాల శాఖ తాజాగా విడుదల చేసిన సర్వే ప్రకారం తెలుగు రాష్ట్రాలు దేశంలో అత్యధికంగా అప్పులు ఉన్న రాష్ట్రాలుగా మొదటి రెండు స్థానాల్లో నిలిచాయి. 2020?21 లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 43.7% మంది, తెలంగాణలో 37.2% మంది అప్పుల్లో చిక్కుకున్నట్లు నివేదిక చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ దేశవ్యాప్తంగా మొదటి స్థానంలో ఉండగా, తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది.ఏపీలో 15 ఏళ్లు పూర్తి చేసిన ప్రజలలో 92.3% మంది బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానమై ఉన్నారు. ఇది కర్ణాటక (95.9%) తర్వాత రెండవ ఉత్తమ స్థాయి. అయితే కర్ణాటకలో అప్పుల శాతం కేవలం 23.2% మాత్రమే ఉంది. అంటే, బ్యాంకింగ్ చేరిక పెరగడం అప్పు భారాన్ని తగ్గించలేదని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. ఇక తెలంగాణలో 86.5% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నారు. దేశంలోని ప్రధాన రాష్ట్రాలలో 14వ స్థానంలో ఉంది.దక్షిణ రాష్ట్రాల సగటు ప్రకారం 92.1% మంది జనాభా బ్యాంకింగ్ వ్యవస్థలో భాగమయ్యారు. కానీ వారిలో 31.8% మంది అప్పుల బారిన పడినవారే. అంటే ఆర్థిక చేరికతోపాటు వడ్డీ ఆధారిత జీవనశైలి బలపడుతున్న సంకేతమిది. దీని విరుద్ధంగా ఈశాన్యరాష్ట్రాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. అక్కడ 80.2% మంది మాత్రమే ఫైనాన్షియల్ ఇంక్లూజన్ పరిధిలో ఉన్నప్పటికీ, అప్పుల శాతం కేవలం 7.4% మాత్రమే.సర్వే ప్రకారం.. బ్యాంకింగ్ చేరికలో పురుషులు (89.8%) ముందంజలో ఉండగా మహిళలు (84.5%) వెనుకబడ్డారు. మతపరంగా చూస్తే హిందువులలో 88.1% ఫైనాన్షియల్ ఇంక్లూజన్ కలిగి ఉండగా, ముస్లింలు 80.8% వద్ద ఆగిపోయారు. ఈ వ్యత్యాసం సామాజిక ఆర్థిక అవగాహనలో, ఆదాయ అవకాశాల్లో ఉన్న అసమానతలను చూపుతోంది. అప్పుల విషయంలో ఓబీసీలు (16.6%) ప్రధానంగా బరువును మోస్తుండగా, గిరిజనులు (11%) తక్కువగా ఉన్నారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ సేవల్ని విస్తృత పరిచాయి. యాప్స్ ద్వారా లోన్లు ఇస్తున్నాయి. బజాజ్ ఫైనాన్స్ వంటి సంస్థల మార్కెట్ తెలుగు రాష్ట్రాల్లో చాలా ఎక్కువ.చాలా ఈజీగా లోన్లు ఆఫర్ చేస్తూంటారు. అందుకే ఎక్కువ మంది కట్టగలమా లేదా అన్న ఆలోచన లేకుండా అప్పులు చేస్తున్నారు. చివరికి వారిని రుణాల ఊబిలోకి దింపుతోంది. నిజానికి ఇవన్నీ బ్యాంకుల అప్పుల లెక్కలే. ప్రైవేటు అప్పుల లెక్కలు రికార్డులకు రావు. అందుకే ఈ అప్పుల కన్నా చాలా ఎక్కువగా రుణభారం ప్రజలపై ఉంటుంది. ఉత్తరాదిలో .. బ్యాంకింగ్ ఇంక్లూజన్ తక్కువ కాబట్టి అక్కడి ప్రజల అప్పులు రికార్డుల్లోకి రాలేదు. అక్కడి ప్రజలు తెలుగు రాష్ట్రాల ప్రజల కన్నా ఇంకా ఎక్కువ అప్పుల భారంలో ఉంటారని సులువుగానే అర్థం చేసుకోవచ్చు.కుటుంబ పరిమాణం ఆధారంగా చూస్తే, పెద్ద కుటుంబాల కన్నా చిన్న కుటుంబాలపై అప్పుల ఒత్తిడి ఎక్కువగా ఉంది.ఫైనాన్షియల్ ఇంక్లూజన్ వృద్ధి శుభ సూచకం అయినప్పటికీ, ఆర్థిక విద్య, పొదుపు సంస్కృతి లేకపోతే అది అప్పు భూతాన్ని తగ్గించలేదని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. ప్రభుత్వాలు, బ్యాంకులు కలిపి పొదుపు, పెట్టుబడి దిశలో అవగాహన పెంచితేనే ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుంది. లేకుంటే తెలుగు ప్రజల అప్పులు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

# బ్రిక్స్ దూకుడు.. డాలర్ పతనం



షేర్ మార్కెట్ సూచీలు పతన దిశగా పోతున్నప్పుడు విదేశీ మదుపుదారులు, మార్కెట్ నుంచి తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటారు. అంటే తాము గతంలో కొనుగోలు చేసిన షేర్లను అమ్మేసుకుంటారు. అలా అమ్మినప్పుడు వారికి వచ్చే మొత్తం రూపాయలలో ఉంటుంది. కానీ, ఆ పెట్టుబడిదారులు భారతదేశ రూపాయలను తమ దేశానికి తీసుకువెళ్లరు. అంటే వారు మన రూపాయలను, తిరిగి తమ దేశీయ కరెన్సీ రూపంలోకి మార్చుకుంటారు. ఈ దశలో వారు భారత రూపాయిని అమ్మేసి తమ దేశీయ కరెన్సీ రూపంలోకి మార్చుకుంటారు. ఇక్కడ రూపాయి అమ్మేయబడుతోంది. అంటే, రూపాయికి డిమాండ్ తగ్గిపోయింది. అదీ కథ. వివిధ దేశాల కరెన్సీల విలువలు ఒకదానితో ఒకటి ఏ విధంగా మారకం విలువను నిర్ణయించుకుంటాయో, వాటి వాటి 'డిమాండ్' నిర్ణయించే కథ.ఇక ప్రస్తుత స్థితి అయిన డాలర్ ప్రభావం తగ్గడమనేది ప్రధానంగా 1980ల తర్వాత మొదలైంది. 1980ల అనంతరం అమెరికా ఆర్థిక పరిస్థితులు దిగజారుతూ రావడం దీని వెనుక ఉన్న కారణం. అమెరికా ఆర్థికస్థితిని, తలకిందులు చేసిన ముఖ్యమైన పరిణామాలుగా: 1. ఔట్ సోర్సింగ్, 2. ఆటోమేషన్ ఉన్నాయి. 1980ల అనంతరం అమెరికాలోని సరుకు ఉత్పత్తి పరిశ్రమలు చౌకైన శ్రమశక్తి వేటలో చైనా వంటి ఇతర దేశాలకు తరలివెళ్లడం మొదలయ్యింది. దీని ఫలితంగా అమెరికాలో ప్రజలకు సరుకు ఉత్పత్తి రంగంలో, ఉపాధి అవకాశాలు క్షీణించిపోయాయి. ఇక అలాగే 1990ల అనంతరం, అంటే ఇంటర్నెట్ ఆవిష్కరణ అనంతరం అమెరికాలోని సేవారంగంలోని పరిశ్రమలు కూడా భారతదేశం వంటి ఇతర దేశాలకు తరలివెళ్లడం మొదలయ్యింది. ఈ క్రమంలోనే, అమెరికా సేవారంగంలో కూడా ఆ దేశ ప్రజలకు ఉపాధి అవకాశాలు క్షీణించసాగాయి. ఇక దీనంతటితో పాటుగా, 1980ల అనంతరం మరింత వేగం పుంజుకున్న యాంత్రీకరణ (ఆటోమేషన్) అంటే రోబోట్ల వంటివాటి ఆవిష్కరణ అమెరికాలోనూ, ఇతర ధనిక దేశాల్లోనూ ఉపాధి అవకాశాలను దెబ్బతీసింది. ఉదాహరణకు 1960 %-% 2017 మధ్యకాలంలో అమెరికాలోని సరుకు ఉత్పత్తిరంగంలో ఉపాధి ఆ దేశంలోని మొత్తం ఉపాధిలో భాగంగా 28 శాతం (1960) నుంచి 8 శాతానికి (2017 మార్చి) పడిపోయింది. అలాగే, సేవారంగంలో కూడా జరగడాన్ని మనం గమనించవచ్చు. దీని ఫలితంగానే నేడు అమెరికాలో నెలకొన్న ఉపాధిరాహిత్యం, ఆర్థిక సమస్యల క్రమంలో సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేస్తోన్న భారతీయుల వంటి వారికి వ్యతిరేకంగా ట్రంప్ నేతృత్వంలో ఆ దేశంలో హెచ్1బీ వీసాలు, గ్రీన్ కార్డులు పౌరసత్వం తదితర అంశాలపై కొత్తగా ఆ దేశంలో స్థిరపడుతోన్నవారికి వ్యతిరేకంగా దాడులు జరుగుతున్నాయి. ఇటువంటి ఉపాధి, డిమాండ్ రాహిత్య స్థితి, ప్రజల కొనుగోలు శక్తి పతనం నుంచి బయటపడేందుకు 1980ల అనంతరం అమెరికాలో 'క్రెడిట్ బూమ్' వచ్చింది. అంటే, అప్పుచేసి పప్పుకూడు అన్నమాట. క్రెడిట్ కార్డుల మంజూరు, వినియోగం వంటివి పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే, అమెరికా ప్రజలు నేడు భారీగా అప్పులపాలై ఉన్నారు. పైగా ఉక్రెయిన్-రష్యా యుద్ధక్రమంలో రష్యా మీద అమెరికా అనేక ఆంక్షలు పెట్టింది. వీటిలో భాగంగానే, రష్యా దేశం తన విదేశీ లావాదేవీల కోసం డాలర్‌ను వినియోగించుకొనే అవకాశం లేకుండా చేసేందుకుగానూ డాలర్ లావాదేవీల కోసం ఏర్పరిచిన 'స్విఫ్ట్' వ్యవస్థ నుంచి రష్యాను అమెరికా బహిష్కరించింది. ఈ బహిష్కరణ ప్రపంచంలోని అనేక దేశాల ఆలోచనలో పెద్దమార్పును తెచ్చింది. ఈ క్రెడిట్ బూమ్ కొనసాగింపుగా 1990లలో 'డాట్‌కామ్ బబుల్' వచ్చిచేరింది. అంటే, 1990లలో మొదలైన సాఫ్ట్‌వేర్, ఇంటర్‌నెట్ విప్లవంతో అమెరికా షేర్ మార్కెట్‌లో టెక్నాలజీ షేర్ల సూచీలు (నాస్క్) విపరీతంగా పెరిగిపోయాయి. అమెరికా ప్రజలలోని అత్యధిక శాతం షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెడతారు. కాబట్టి ఈ టెక్నాలజీ షేర్ల విలువల పెరుగుదల ఆదాయపరంగా వారికి బాగా అనుకూలించింది. అంటే వారు పెట్టిన పెట్టుబడుల విలువ పెరగడంతో అమెరికా ప్రజలకు అదనపు ఆదాయాలు లభించాయి. ఈ రకంగా 1990ల నుంచీ %-% 2001 వరకూ, షేర్ మార్కెట్ల నుంచి లభించే స్పెక్యులేటివ్ ఆదాయం అమెరికా ప్రజల కొనుగోలు శక్తిని కాపాడింది. అయితే, 2001లో డాట్‌కామ్ బబుల్ బద్దలు కావడంతో షేర్ మార్కెట్ సూచీలు పతనమై ప్రజలకు అదనపు ఆదాయవనరుగా ఉన్న షేర్ మార్కెట్ పెట్టుబడులకు గండిపడింది. అంటే కథ మళ్లీ మొదటికి రాసాగింది. సరైన ఉపాధిలేని స్థితి నుంచి ప్రజలను కాపాడుతూ వచ్చిన క్రెడిట్ బూమ్ ప్రభావం సన్నగిల్లుతూ రావడంతో పాటుగా డాట్‌కామ్ బబుల్ బద్దలు కావడంతో అమెరికాలో మరలా మార్కెట్ల పతనం, ఆర్థిక సంక్షోభ వాతావరణం నెలకొనసాగాయి. ఈ క్రమంలోనే, 2003 ప్రాంతంలో అమెరికాలో మరో సరికొత్త బూమ్‌కు తెరలేచింది. అమెరికా ఫెడరల్ బ్యాంక్ గృహ రుణాలపై వడ్డీరేట్లు భారీగా తగ్గించడంతో రియల్ ఎస్టేట్ బూమ్ మొదలయ్యింది. ఈ క్రమంలో, రియల్ ఎస్టేట్ లావాదేవీలు విపరీతంగా పెరిగిపోయి అది ప్రజలకు ఒక ఆదాయవనరుగా మారింది. ఆ రకంగా, ఉపాధిరాహిత్య స్థితి ప్రభావం నుంచి రియల్ ఎస్టేట్ బూమ్ ద్వారా అమెరికా అప్పటికి బయటపడింది. అయితే, ఈ స్థితి కూడా తాత్కాలికమేనని 2008, సెప్టెంబర్‌లో ఈ బుడగ బద్దలు కావడంతో రుజువయ్యింది. ఈ 2003-2008 రియల్ ఎస్టేట్ బూమ్ కాలంలో, ఒకానొక దశను చేరుకునేసరికి రియల్ ఎస్టేట్ రుణాలపై భారీగా లాభాలు సంపాదిస్తోన్న అమెరికా బ్యాంకులు దురాశకు పోయాయి.దానిలో భాగంగానే అవి అడ్డగోలుగా రుణ మంజూరులు చేశాయి. అంటే, లాభాల వేటలో అవి అర్హతలేని, రుణాలను తిరిగి చెల్లించేందుకు తగిన సామర్థ్యం లేనివారికి కూడా రుణాలు మంజూరు చేశాయి. ఈ రుణాలనే 'సబ్‌ప్రైమ్' రుణాలు లేదా నింజా (%చీ×చీజీూ%) రుణాలు అంటారు. నింజా రుణాలు అంటే నో ఇన్‌కమ్ (ఆదాయంలేని), నో జాబ్ (సరైన ఉపాధి లేని), నో ఎసెట్స్ (రుణాల కోసం గ్యారెంటీగా చూపగల ఆస్తులు లేని) వారికి ఇచ్చిన రుణాలు. ఫలితంగా, 2007లో అమెరికా బ్యాంకుల వడ్డీరేట్లు మళ్లీ పెరిగిపోవడం మొదలుకావడంతో ముందుగా ఈ సబ్‌ప్రైమ్ లేదా నింజా రుణాలు, మొండిబకాయిలుగా మారడం మొదలయ్యింది. అనతికాలంలోనే ఇది 2008 చివరి నాటికి ఫైనాన్స్ సంక్షోభంగా అమెరికాను చుట్టుముట్టింది. ఫలితంగా, రాత్రికిరాత్రే అమెరికా జనాభాలోని 50 శాతం మంది వరకూ ఆ దేశ దారిద్ర్యరేఖ దిగువకు పడిపోయారు.

ఇక తర్వాతి కాలంలో సృష్టించేందుకు మరే బుడగా మిగలలేదు. ఈ కారణంతోనే నాడు 2009, జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బరాక్ ఒబామా అమెరికా ఆర్థికవ్యవస్థ కోలుకునేందుకు సుమారుగా 900 బిలియన్ డాలర్ల ఉద్దీపన పథకాన్ని ప్రకటించారు. అంటే, దివాలా తీసిన అమెరికా బ్యాంకులు, వివిధ కంపెనీలను తిరిగి నిలబెట్టేందుకు అమెరికా ప్రభుత్వమే డాలర్లను ముద్రించి, సాయం అందించింది. అలాగే, అమెరికా ప్రజల కొనుగోలుశక్తిని తిరిగి నిలబెట్టేందుకు కూడా వివిధ రూపాలలో ప్రయత్నించింది. 2009 నాటి నుంచి కూడా సుదీర్ఘకాలం పాటు ఈ ఉద్దీపన పథకాలు, అంటే డాలర్లను ముద్రించడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తిని కాపాడే యత్నం కొనసాగుతూనే వచ్చింది. 2020 కొవిడ్ మహమ్మారి కాలంలో ఈ డాలర్ల ముద్రణ పరాకాష్ఠకు చేరింది. నాడు కొవిడ్ లాక్‌డౌన్ల వలన ప్రజలకు పని చేసుకునే అవకాశం, ఆదాయం లేని స్థితి ఏర్పడిన సంగతి తెలిసిందే. ఈ స్థితిలో అమెరికా ప్రభుత్వం ఇతర అనేక దేశాల ప్రభుత్వాల లాగానే తన దేశంలోని ప్రజలకు వారివారి బ్యాంక్ ఎకౌంట్లలో డబ్బును డిపాజిట్ చేయసాగింది. దీనికోసం ఆయా ఇతర దేశాలలో లాగానే అమెరికా కూడా విపరీతంగా డాలర్లను ముద్రించింది. డాలర్ అనేది కాగితం కరెన్సీ అనీ, దాని ముద్రణ లేదా సరఫరా పెరిగిపోయిన కొద్దీ దాని విలువ పడిపోతుందనేది వేరే చెప్పనవసరం లేదు. ఈ సహజతర్కం లో భాగంగానే 2022 నుంచీ ద్రవ్యోల్బణం రూపంలో అనేక ఇతర దేశాల కరెన్సీలతో పాటుగా, అమెరికా డాలర్ విలువ పతనం కూడా వ్యక్తం కాసాగింది. ఇక మరెంత మాత్రమూ అదనంగా డాలర్ల ముద్రణ సాధ్యంకాని స్థితి ఏర్పడింది. అంటే, అమెరికా ప్రజల కొనుగోలు శక్తిని నిలబెట్టుకునేందుకు సరికొత్తగా మరే బుడగలు తేలేని స్థితికి తోడుగా డాలర్ల ముద్రణ ద్వారా ఉద్దీపన పథకాలను ఇచ్చుకునే అవకాశం ఇక లేకుండాపోయింది. దీనికి అదనంగా అమెరికా ప్రభుత్వం అప్పులు 37 లక్షల కోట్ల డాలర్ల పైకి పెరిగిపోవడంతో సరికొత్తగా అప్పులు పుట్టడం కూడా అమెరికాకు కష్టమవుతోంది. మొత్తంగా అమెరికా ఆర్థికవ్యవస్థ, దానిపై ఆధారపడ్డ డాలర్ ప్రాభవం కూడా నేడు వేగంగా సన్నగిల్లడాన్ని ప్రపంచం గమనిస్తోంది. ఫలితంగా నేడు చాలా దేశాలు తమ విదేశీ మారకద్రవ్య నిల్వల్లో ఉన్న డాలర్ల శాతాన్ని తగ్గించుకుంటున్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకుంటున్న అనేక చర్యలు, నిర్ణయాల వలన డాలర్ పతనం మరింత వేగాన్ని పుంజుకుంది. పారిశ్రామికంగా డొల్లగా మారిపోయిన స్థితిలో అమెరికా దేశ మనుగడకు మిగిలిన ఏకైక అస్త్రం దాని డాలర్‌కు ప్రపంచంలో ఉన్న ఆమోదయోగ్యత మాత్రమే! నేడు ఈ ఆమోదయోగ్యతకే ముప్పు వచ్చిపడుతోంది.పైగా ఉక్రెయిన్-రష్యా యుద్ధక్రమంలో రష్యా మీద అమెరికా అనేక ఆంక్షలు పెట్టింది. వీటిలో భాగంగానే, రష్యా దేశం తన విదేశీ లావాదేవీల కోసం డాలర్‌ను వినియోగించుకొనే అవకాశం లేకుండా చేసేందుకుగానూ డాలర్ లావాదేవీల కోసం ఏర్పరిచిన 'స్విఫ్ట్' వ్యవస్థ నుంచి రష్యాను అమెరికా బహిష్కరించింది. ఈ బహిష్కరణ ప్రపంచంలోని అనేక దేశాల ఆలోచనలో పెద్దమార్పును తెచ్చింది.

# డెత్ ట్రావెల్స్



గాల్లో తేలుతున్నదో... రోడ్డుపై ఉరకలెత్తుతున్నదో తెలియనంత పెనువేగంతో దూసుకు పోయే ట్రావెల్స్ బస్సు శుక్రవారం వేకువజామున కర్నూలు సమీపాన ప్రమాదంలో చిక్కుకుని 19 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇటీవల ఈ రకం బస్సులు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి. పదిరోజుల క్రితం రాజస్థాన్‌లో కూడా ఇలాంటి బస్సే తగలబడి 20 మంది మరణించారు. ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొనటంతో తాజా ప్రమాదం జరిగిందంటున్నారు. చూడటానికి భారీగా కనిపిస్తూ మెరిసే అద్దాలతో, సకల హంగులతో, స్లీపర్ కోచ్‌లుగా ఉండే ఈ బస్సులు తక్కువ వ్యవధిలో గమ్యాన్ని చేరుస్తా యని ఆశిస్తారు. అంత వేగంతో పోవటానికి అవసరమైన ఏర్పాట్లున్నాయో లేదో ఎవరూ గమనించుకోలేరు. ఇవి రోడ్డెక్కింది మొదలుకొని పాదచారుల నుంచి వాహనదారుల వరకూ అందరినీ హడలెత్తిస్తాయి. డిజైన్ రీత్యా చూసినా, బస్సు అంతర్నిర్మాణం అందంగా కనబడటానికి వాడే మెటీరియల్ గమనించినా అవి ఏమాత్రం సురక్షితం కాదని తెలిసిపోతుంది. సీట్ల మధ్య తక్కువ స్థలం ఉండటంవల్ల ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులకు తప్పుకునే వ్యవధి ఉండదు. ఇవి ఎక్కువగా రాత్రివేళల్లో వెళుంటాయి కాబట్టి ప్రయాణికులు నిద్రలోకి జారుకుంటారు. మెలకువ వచ్చి ఏదో జరిగిందనిగుర్తించేలోపే మంటలు చుట్టుముడతాయి. కనీసం పక్కవారిని అప్రమత్తం చేయటం మాట అటుంచి, గమనించినవారు తప్పుకోవటమే అసాధ్యమవుతుంది. గందరగోళం ఏర్పడి తోపులాట చోటుచేసుకుంటుంది. ఇక సురక్షితంగా బయటపడేదెక్కడ? సుదూర ప్రయాణాల్లో డ్రైవర్లకు తగిన విశ్రాంతికి సమయం చిక్కకపోతే, అలసటకు లోనయితే కునుకుతీసే ప్రమాదం ఉంటుంది. రాత్రివేళ ప్రమాదాలకు ఇదొక కారణం. దానికితోడు బస్సు లోపల సర్వసాధారణంగా బెర్త్‌ల కోసం వాడే ఫైబర్, రెగ్జిన్, తెరల కోసం ఉపయోగించే పాలియెస్టర్, సిల్క్ వగైరాలు మండే స్వభావం ఉండేవి. చిన్న నిప్పురవ్వ చాలు... సెకన్ల వ్యవధిలో భగ్గున మండటానికి! నిప్పంటుకున్నప్పుడు కేబుళ్లు దగ్ధమై ఎమర్జెన్సీ డోర్‌లు సైతం మొరాయిస్తాయి. అదృష్టవశాత్తూ తెరుచుకునే సందర్భా లున్నా కనీసం 8,9 అడుగుల ఎత్తులో స్లీపర్‌లపై ఉన్నవారు వాటివద్దకు చేరుకోవటం అయ్యే పనేనా? అద్దాలైనా అంత సులభంగా బద్దలుకావు. ఇవన్నీ ముప్పును మరింత పెంచేవే. ఈ రకం బస్సుల సంక్లిష్ట నిర్మాణం వల్ల ప్రమాదాల్లో చిక్కుకున్నప్పుడు బయటి వారు సాయపడాలన్నా అసాధ్యమే. రోడ్డు ప్రమాదాలు సహజంగా జరిగేవికాదని, మనుషుల తప్పిదాల వల్లా, నిర్లక్ష్యంవల్లా అవి చోటుచేసుకుంటాయని గతంలో ఫార్ములా వన్ ఛాంపియన్‌షిప్ గెలిచిన వ్యాపారి మారియో గాబ్రియెల్ అన్నారు. తాజా ప్రమాదం విషయంలో కూడా అది అక్షరాలా నిజం. స్లీపర్ బస్సులు సాధారణంగా ఏసీ సదుపాయంతో ఉంటాయి. సాధా రణ బస్సులతో పోలిస్తే ఈ బస్సుల్లో అధిక విద్యుత్ అవసరమవుతుంది. ఏసీని కనీసం 24 డిగ్రీల వద్ద ఉంచాలి. కానీ అంతకన్నా తగ్గిస్తే చల్లదనం పెరగొచ్చుగానీ దానివల్ల విద్యుత్ వినియోగం ఎక్కువవుతుంది. ఆ మేరకు కేబుళ్లపై ఒత్తిడి పెరిగి అవి త్వరగా వేడెక్కుతాయి. కంప్రెసర్ గురించి చెప్పాల్సిన అవసరమే లేదు. దానికి మధ్యమధ్యలో విరామం ఇవ్వకపోతే పనితీరు దెబ్బతింటుంది. వీటన్నిటినీ ఎప్పటికప్పుడు తనిఖీ చేసు కుంటూ అవసరాన్నిబట్టి మారుస్తుండాలి. లేనట్టయితే షార్ట్ సర్క్యూట్‌కు దారితీస్తుంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చేవారు వీటిని నిశితంగా గమనిస్తున్నారా? ప్రమాదానికి లోనయిన బస్సు ఫిట్‌నెస్ బాగానే ఉందని రవాణా అధికారులు చెబుతున్నారు. అందులోని నిజానిజాల సంగతటుంచి అంతటి పెనువేగంతో వెళ్లేందుకు అనువుగా మన రోడ్లు ఉంటున్నాయా? అధిక వేగంతో పోయే వాహనాలను నడిపేవారి సామర్థ్యాన్ని కొలిచేందుకు విడిగా పరీక్షలుంటున్నాయా? ఎంతో చురుగ్గా ఉండేవారు చోదకులుగా ఉంటే క్లిష్ట సమయాల్లో తక్షణం స్పందించగలుగుతారు. లేనట్టయితే పెను ప్రమాదాలకు కారణమవుతారు. అసలు ఈ మాదిరి బస్సులపై రెండు దశాబ్దాల క్రితంనుంచే చైనా, జర్మనీ వంటి దేశాల్లో నిషేధం అమలవుతోంది. మన దేశం కూడా ఆ దిశగా ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైనట్టే ఉంది.

# అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయండి






మహాలింగ స్వామి

**నారాయణఖేడ్,అక్టోబర్26(సూర్యరేఖ)** నవంబర్ 29,30 తేదీల్లో బసవకళ్యాణంలో జరగనున్న అనుభవమంటప ఉత్సవాలను జయప్రదం చేయాలని మహాలింగ స్వామి భక్తులను కోరారు.ఆదివారం నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని బసవ మంటపంలో ఉత్సవాల కరపత్రాలను స్వామి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ...బసవేశ్వర ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బోధనల ప్రకారం జీవించడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు వస్తుంది అని భక్తులకు సూచించారు.డాక్టర్ బసవలింగ పట్టదేవరు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.ఈ వేడుకలకు కర్ణాటక రాష్ట్ర గవర్నర్,ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరవనున్నారని స్వామి పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజక వర్గం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత సమాజ నాయకులు శంకర్ పటేల్ సంగుశెట్టి,శివకుమార్ పాటిల్ ప్రతాప్,అశోక్, రాజు,రాజప్ప,తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మెడికల్ ఏజెన్సీని ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని వెంకటేశ్వర కాలనీలో ఉప్పల్ మెడికల్ ఏజెన్సీని కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.ఉప్పల్ మెడికల్ ఏజెన్సీ ప్రారంభోత్సవానికి ఉప్పల్ కార్పొరేట్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఉప్పల్లో ఎక్కడా లేని అతిపెద్ద ఏజెన్సీనీ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, అలాగే కస్టమర్లకు నాణ్యత,అతి తక్కువ ధరలకు అందించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల అశోక్ గుప్తా, వేణుగోపాల్ శర్మ,బిక్కుమాల రవిగుప్తా, రాజేందర్ గుప్తా, మల్లారెడ్డి,భాస్కర్ రెడ్డి బిక్కుమల్ల అంజయ్య, శ్రీనివాస్ శర్మ,బికుమాల రమేష్,మాశెట్టి రాఘవేంద్ర, పాలడుగు సంపత్,బూత్కూర్ రాజు బిక్కుమాల సంతోష్ బచరామ,తీగ గిరిధర్,రంగుల శేఖర్,ఇతర మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం



**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్14న జరగనున్న బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు అందజేయనున్నట్టు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. 14 సంవత్సరాల లోపు విద్యార్థులు 33విభాగాల్లో ప్రతిభ చూపిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన చెప్పారు.దేశభక్తి పాటలు భరతనాట్యం గిటార్, కీబోర్డు ఫ్లూట్ పర్వతారోహణ యోగా చిత్రలేఖనం, కార్టూన్స్ కవిత్వం జానపద నృత్యం జానపద పాటలు మిమిక్రీ మ్యాజిక్ సైకిలింగ్ వాలీబాల్,కబడ్డీ, కోకో బ్యాడ్మింటన్ చెస్ ఫుట్‌బాల్ రన్నింగ్ జాతీయ సమైక్యత శిబిరం కరాటే కూచిపూడి,కోలాటం, తబలా బతుకమ్మ స్విమ్మింగ్ బాస్కెట్‌బాల్, స్కిటింగ్,టెన్నిస్,అర్చరీ వంటి రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ మెరిట్ సర్టిఫికెట్లు, బయోడేటా,ఫోటో జతచేసి దరఖాస్తులు పంపాలని సూచించారు.దరఖాస్తులు నవంబర్ 5సాయంత్రం 5 గంటలలోపు పంపాలన్నారు.మీరు పంపించవలసిన చిరునామా రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్,బాలల హక్కుల ప్రజా వేదిక,ఇంటి నం. 2-92,గ్రామం కూరెల్ల,మండలం కోహెడ,జిల్లా సిద్దిపేట పిన్ 505473.కు పంపించాలని వెల్లడించారు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# నాగలక్ష్మినగర్ కాలనీ అభివృద్ధికి కృషి

నెమలి అనిల్ కుమార్

మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ నాగలక్ష్మినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,కు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా తోట నవీన్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా సింగారి కిషోర్ కుమార్, కోశాధికారిగా మహేష్ కుమార్,లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నూతన కార్యవర్గాన్ని సత్కరించి శుబాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాగలక్ష్మినగర్ కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగలక్ష్మినగర్ కాలనీ ప్రజలు ఎన్నికల సంఘం పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రతిభా అవార్డులు..







**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** తెలంగాణ విప్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో బెల్లంపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి అవార్డులు అందుకున్నారు.హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లోని కె.ఎల్.ఎన్.ప్రసాద్ ఆడిటోరియంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్,డిగ్రీ, డిప్లొమా,బి.టెక్ విభాగాల్లో 90శాతం పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. బెల్లంపల్లికి చెందిన బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థి వశిష్ట్ పాండే9.88 జీపీఏతో, తెలంగాణా సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల (షేక్‌పేట్ సీవోఈ)లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థి ప్రథమ్ పాండే 99 శాతం మార్కులతో ఇంటర్మీడియట్ విద్యార్థిని ఛవిశర్మ 90 శాతం జిపిఏతో ఉత్తీర్ణులై ప్రతిభా అవార్డులు అందుకున్నారు. విద్యార్థులకు కండువా కప్పి విప్ర ఫౌండేషన్ ప్రతిభా అవార్డులతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జోన్16అధ్యక్షుడు హరికిషన్ ఓజా, మంత్రి రామ్‌దేవ్ నాగ్లా,కోఆర్డినేటర్ ఆనంద్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## బూదాకలాన్‌లో ఉచిత సామూహిక వివాహాలు..

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండలంలోని బూదాకలాన్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీశివాలయంలో తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత సామూహిక వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కార్కూరి రాంచందర్,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు,తదితర కాంగ్రెస్ నాయకులు పోలు శ్రీనివాస్,గ్రామస్థులు,కుటుంబ సభ్యులు,తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## దివంగత బీఆర్ఎస్ నేత తిరుమల్ రావు ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న సాయిజెన్ శేఖర్

తిరుమల్ రావు చేసిన సేవలను చిరస్మరణీయం..




**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ దివంగత యువనేత తిరుమల్ రావు ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వివిఎస్టి కాలనీలోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొని తిరుమల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ... తిరుమల్ రావు పార్టీకి ఎంతగానో సేవ చేశారని,ఇప్పుడు తిరుమల్ లేని లోటు వారి కుటుంబానికే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని తెలియజేశారు.తిరుమల్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల్ అన్న వాసు,కట్ట బుచ్చన్నగౌడ్ చంద్రశేఖర్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ మార్పులవల్ల దేశీయ వస్తువుల కొనుగోళ్లు పెరిగాయి..

మన్ కీ బాత్ లో ప్రధాని



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనగర్ కాలనీ డివిజన్ లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 127వ ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర టీమ్ బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పృథ్వసాని వెంకటేశ్,రాష్ట్ర సహకార్యదర్శి ఓబీసీ మోర్చా ప్రభు పూజారి,డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఉమేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జీఎస్టీ మార్పులవల్ల ఈసీజన్లో దేశీయ వస్తువుల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయన్నారు.వంట నూనె వినియోగాన్ని10 శాతం తగ్గించాలని,రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని ప్రధాని వెల్లడించారు.ఛత్తీస్‌గఢ్‌అంబికాపుర్లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోందని,అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చిఫుల్ మీల్స్ తినొచ్చు మీరు కిలో వ్యర్థాలు ఇస్తే లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.అదే అరకిలో ఇస్తే అల్పాహారం ఇస్తారని,ఈ కేఫ్ను అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోందని వారిని ప్రధాని అభినందించారు. అదే విధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరుపుకుంటున్న ఛాత్పూజ మహోత్సవం గురించి మన్ కీ బాత్లో ప్రస్తావించారని తెలిపారు.

# తెలంగాణ రైసింగ్2047 సమిష్టిగా సాధిద్దాం





**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,అక్టోబర్26(సూర్యరేఖ)**తెలంగాణ రైసింగ్2047లక్ష్యాన్ని రాష్ట్ర యువత సమిష్టిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎఎంసి మైదానంలో సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగాజాబ్ మేళా కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్,సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పి) కె.వెంకటేశ్వర్లు,మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ రైసింగ్2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధి చేసి దేశంలో ననంబర్1స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర యువత సమిష్టిగా కలిసి రావాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి అధునాతన సాంకేతిక వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. యువతలో నైపుణ్యాభివృద్ధి కొరకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ద్వారా అనేక కోర్సులలో నైపుణ్య శిక్షణ అందిస్తుందని



తెలిపారు.నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్య శిక్షణతో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్య కోర్సుల ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తూ జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గాలను పరుస్తుందని ప్రైవేట్ సంస్థలలో ఉద్యోగం పొందిన వారు తమ రంగంలో నైపుణ్యత సాధించాలని తెలిపారు. యువత రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన తెలంగాణా ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి కుస్తీపోటీలు

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)** తెలంగాణా ఎస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి కుస్తీపోటీలు విజయవంతంగా ముగిసాయి.హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ అండర్ 19 ఫ్రీస్టైల్ బాల,బాలికల టోర్నమెంట్ సబ్జీ మండిలోని గంగాపుత్ర సంఘం వీరాభిమన్యు వ్యాంశాలలు విజయవంతంగా ముగిసింది. అందులో భాగంగా హర్యానా రాష్ట్రంలోని పానిపథ్ లో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ (ఫ్రీస్టైల్ ) పోటీలకు వెళ్లే తెలంగాణ రాష్ట్రం బాలబాలికల జట్టు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కుమారి శ్రీదేవి మాట్లాడుతూ...ఫలితాలు ఈ విధంగా ఉన్నాయన్నారు.బాలికలు పూజ 50కిలోల విభాగం,గీత 53కిలోల విభాగం,మానస 55కిలోల విభాగం,నైనశ్రీ 57కిలోల విభాగం, దర్శిని59 కిలోల విభాగం,లక్ష్మీ ప్రియ 62కిలోల విభాగం




చైతన్య 65కిలోల విభాగం,నిరీక్ష 68కిలోల విభాగం,ఉమే సఫియా72కిలోల విభాగం మౌనిక76 కిలోల విభాగంలో ఎంపికైనారని తెలిపారు. బాలురు నవీన్ 57కేజీల విభాగం,షేక్ రెహమాన్ 61కిలోల విభాగం స్టాలిన్ 65 కిలోల విభాగం కృష్ణ70కిలోల విభాగం సిద్ధుచారి 74కిలోల విభాగం,అబ్దుల్ మాలిక్ 79కిలోల విభాగం,కార్తీక్ రాజ్ సింగ్ 86కిలోల విభాగం,ఆర్యన్ యాదవ్ 92కిలోల విభాగం,అభిషేక్ సింగ్ 97కిలోల విభాగం,మీర్జా అక్బర్ బేగ్125కిలోల విభాగాలలో బాలురు ఎంపికైనారని హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ కుమారి శ్రీదేవి,టోర్నమెంట్ ఆర్గనైజర్ కట్ట శ్రీనివాస్,బీరం విక్రమ్ శ్యాంరావ్ రాజేందర్,లు తెలిపారు.

# సిఐటియు రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయండి

**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఆదివారం సిఐటియు మండల నాయకులు నీలం బాబు ఆధ్వర్యంలో సిఐటియు రాష్ట్ర5వ మహాసభల వాల్పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక సమస్యలను పూర్తిగా విఫలమవుతుందన్నారు. కార్మిక చట్టాలను రద్దు చేస్తూ అన్యాయం చేసిందని,రూ.26 వేలు అమలు చేయడం లేదన్నారు.పని భారం పెంచుతూ శ్రమను దోచుకుంటుందన్నారు.ఉద్యోగ భద్రత ఈఎస్ఐ కనీస సౌకర్యాలు అమలు చేయడం లేదన్నారు. కార్మికుల సమస్యలను చర్చించడానికి డిసెంబర్ 7,8,9,తేదీలలో మెదక్ పట్టణంలో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహాసభలను నిర్వహించడం ఈ మాసభల విజయవంతనికి కార్మికులు,కర్షకులు శ్రేయభిలాషులు పెద్ద ఎత్తున





పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకురాలు పుష్ప గ్రామపంచాయతీ కార్మికులు నరేష్ ప్రశాంత్ ఎల్లయ్య శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## రోహిన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డం రవికుమార్



**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)** రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత సన్నిహితులు, అంబర్ పేట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రోహిన్ రెడ్డిని ఆదివారం రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రోహిన్ రెడ్డికి గడ్డం రవికుమార్ తాను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి అధ్యక్ష పదవి రేసులో ఉన్నానని,అదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినట్లు వివరించారు.స్పందించిన రోహిన్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు రవికుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.కృష్ణగౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు బంజారా ఫంక్షన్ హాల్ లో మెగా రక్తదాన శిబిరం..




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)**మాసాబ్ ట్యాంక్ ప్రాంతంలోని బంజారా ఫంక్షన్ హాల్ లో ఈ నెల 27న ఉదయం 9 గంటలకు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు పోలీస్ కమీషనర్ జాయింట్ తఫ్సిర్ ఇక్బాల్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చాలా మంది రక్తదాతల నుండి రక్తం సేకరించడం ద్వారా తలసీమియా రోగులకు రక్తం అందించాలన్న ఉద్దేశ్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరినీ అభ్యర్థిస్తున్నానాని తెలిపారు.

## కోరిన కోరికలు నెరవేర్చే కొంగుబంగారం రేణుక ఎల్లమ్మ..



**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)**కోరిన వారికి కోరికల నిచ్చే కొంగుబంగారం నిజాంపేట రేణుక ఎల్లమ్మ,ఎల్లమ్మ తల్లి చెట్టు కింద కొలువు దీరడం ప్రత్యేకత,ఈ ఎల్లమ్మ తల్లిని దర్శించుకోవడానికి తెలంగాణ ప్రజలే కాకుండా కర్ణాటక,మహారాష్ట్ర భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. అమ్మవారిని కోరుకున్న కోరికలను నెరవేరుతాయని ఆలయ పూజారి ఆంజనేయులుగౌడ్ అన్నారు.శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి ఆదివారం మంగళవారం రోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్నాలు వేసి ఓడి బియ్యం బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు.చుట్టూ ముట్టు గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని వనవాయితీగా వస్తుంది.ప్రతి ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా అమ్మవారికి గౌడ సంఘం సహకారంతో రథోత్సవం,బండ్ల ఊరేగింపు కార్యక్రమం చేపడతారు.అమ్మవారిని నమ్మకున్న వారికి కొంగు బంగారంలా కొలుస్తారు.

## వధువివాహానికి పుస్తె మట్టెల అందజేత..

**నిజాంపేట, అక్టోబర్26 (సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన నాయిని కనకవ్వ స్వామి,ల ప్రథమ పుత్రిక సమీరా వివాహానికి ఆదివారం కాంటారెడ్డి తిరుపతిరెడ్డి, సహకారంతో ఆయన సన్నిహితుల ద్వారా వధువు కుటుంబానికి పుస్తె



మట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయిని యాదగిరి,రెడ్డిశెట్టి రవీందర్, వీడెం దేవదాసు సంగం రాజం,ఎగ్గే శంకర్,కట్ట రామస్వామి నీలం సంతోష్,నాయిని ఎల్లం మహేష్, గుర్రాలఎల్లం సత్తయ్య రాములు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ..



**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బజార్ రంజిత్ గౌడ్,ఆధ్యర్యంలో బాకీ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందన్నారు.మాయమాటలతో మోసం చేసిన కాంగ్రెస్ కు రానున్న స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్తారన్నారు.గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దయాకర్,మాజీ సర్పంచ్ ధర్మారెడ్డి,సొసైటీ డైరెక్టర్ ఎల్లం, పెంటయ్య,మహిపాల్,తదితరులు పాల్గొన్నారు.

## కొంపల్లి వారి పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)** చిలుకనగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొంపల్లి రాజకుమార్ ఏకైక కూతురు భవ్య సందీప్ ముదిరాజుల వివాహం ఆదివారం బొమ్మకు శాంతమ్మ గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొంపల్లి రాజ్ కుమార్ సోదరులు కొంపల్లి బాలరాజ్, కొంపల్లి రవీందర్ ముదిరాజ్,లతోపాటు బీఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్,గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు వడ్డేపల్లి కిషోర్ నరసింహారెడ్డి,శివాజీ,తదితరులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..



**నిజాంపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన కొమ్మాట నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి,కి తెలియజేయగా వెంటనే స్పందించి రూ. 5వేలు మృతిని కుటుంబానికి ఆయన సన్నిహితుల ద్వారా అందించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మండలంలో ఎక్కడ ఏ చిన్నపాటి కష్టం ఎవరికైనా వచ్చిన వెంటనే స్పందించి తనకు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న తిరుపతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గయ్య,ఎల్లం యాదవ్,మంగలి నరసింహులు,ఎల్లారెడ్డి,మెట్టు బాలయ్య,మెట్టు లింగం,సాకలి శ్రీనివాస్, మహ్మద్ హబీబ్,మంగలి మల్లయ్య,దొంతరమైన రాములు కోమ్మట రాజ్యం,తదితరులు పాల్గొన్నారు.

## కెకె ఓసిపిని సందర్శించిన డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్




**మందమర్రి,అక్టోబర్26,(సూర్యరేఖ)** ఏరియా లోని కేకే ఓసీపీ ని సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ (పీ పీ)కె.వెంకటేశ్వర్లు సందర్శించారు. ఆదివారం కేకే ఉపరితల గనిని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణతో కలిసి సందర్శించిన ఆయన ప్రాజెక్ట్ స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వ్యూపాయింట్ నుండి మైనింగ్ కార్యకలాపాల ను పరిశీలించారు. అదేవిధంగా,ఆఫ్‌లోడింగ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రతినిధులను వెంటనే ఓబీ వెలికితీత పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ,ప్రాజెక్ట్ అధికారి ఎం.మల్లయ్య,ఇన్‌ఛార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్,రక్షణ అధికారి ఎన్.పైడయ్య, ఎక్స్‌ప్రెస్‌వే ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీ అధ్యక్షులుగా పి.సందీప్ ఎన్నిక





**ఉప్పల్,అక్టోబర్26(సూర్యరేఖ)**రామంతపూర్ శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పి.సందీప్ కుమార్ అత్యధిక మెజార్టీతో గెలుపొందారు.ఆదివారం శ్రీనగర్ కాలనీ కమిటీ హాల్ లో ఎన్నికల అధికారిగా ఎంఏ.జలీల్ పాషా ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిన జరిగిన ఎన్నికల్లో 173 ఓట్లు సాధించి విజయం సాధించారు. అధ్యక్షునిగా పోటీ చేసిన డి.సంతోష్,కు161ఓట్లు, ఎం.ప్రవీణ్ కుమార్,కు52 ఓట్లు పోలయ్యాయి. 173 ఓట్లు వచ్చిన సందీప్ ను అధ్యక్షునిగా ఎన్నికల అధికారి జలీల్ పాషా ప్రకటించారు. కమిటీ సభ్యులుగా జంగారెడ్డి యాదగిరెడ్డి రామబ్రహ్మం చెంచుల్ వెంకటేశ్వర్లు రాములు రాజమల్లు,లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి ఎంఏ.జలీల్ పాషా మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కాలనీ సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు.ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను శ్రీనగర్ కాలనీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందీప్ మాట్లాడుతూ...కాలనీ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తానని కాలనీవాసులందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో లబీఆర్ఎస్ గెలుపు ఖాయం

**పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

**మణికొండ,అక్టోబర్26(సూర్యరేఖ)**ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ఇస్తున్నారని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం షేక్‌పేట్ డివిజన్‌లో పార్టీకి చెందిన మణికొండ కార్యకర్తలు ఆదివారం భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా బూత్ 24లో నాయకులు జిషాన్ అజయ్ రూపా బిందు అశోక్ రవి సాగర్,శ్రీ కాంత్,రమేష్,25లో స్థానిక నాయకులు రవి,దాస్,ఆసీఫ్, ఇబ్రహీం గుట్టమేది నరేందర్ షేక్ ఆరీఫ్,కిరణ్ బాబురావు 26లో స్థానికులు అంకమ్మ జ్యోతి పుష్ప రాధిక స్వప్న వాసవి వసంత్ నాయకులు ప్రభు,దేవి ప్రియా 29లో స్థానికులు వెంకటేశ్ రాములు కృష్ణా యాదగిరి,ప్రభాకర్,సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్,అందె లక్ష్మణ్ రావు,గోరుకంటి



విఠల్,గడ్డమీది శ్రీనివాస్ వెంకటేశ్ తిరుపతి శకీలా రెడ్డి,30లో వెంకటయ్య,మల్లేష్,యాదిరావు రత్నం మొగిలి ఎస్.మూర్తి ఎస్.యాదగిరి నవీన్ ఆలస్యం శ్రీకాంత్ ఏరుపుల,బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం





**సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్**

**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.ఆదివారం నియోజకవర్గం లోని షేక్ పేట్ డివిజన్ బూత్ నెంబర్ 25లో మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల నుంచి బీఆర్ఎస్ పార్టీకి విశేష స్పందన వస్తుందని వివరించారు.ప్రజలు బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు అన్ని విధాలా సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ ఇబ్రహీం దేవదాస్ ఆసిఫ్,మణికొండ ఆరీఫ్ రవీందర్ విష్ణు అశోక్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బక్కన్న పటేల్ కూతురు వివాహం

**అందోల్,అక్టోబర్26(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నాగ్వర్ రోడ్డులో బక్కన్న పటేల్ కూతురు వివాహం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్యే అంజిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నూతన వధూవరులు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నాగరాజ్ ముదిరాజు,బీజేపీ నాయకులు మాణిక్,గంజి వీరేశం,కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్,మాజీ ఎంపీపీ,సీనియర్ నాయకులు బస్వారాజ్ పటేల్ యువ నాయకుడు జంగి కే గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజు రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ ముదిరాజు మాజీ వరం అధ్యక్షులు బాలమొల్ల తుకారం కురమ,జంగి బీఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శంకర్ నాయకులు



నడిమిదొడ్డి రాజు,రాయికోడ్ గ్రామ అధ్యక్షులు మల్లేశం,మాజీ కోఆప్షన్ సభ్యులు అబేద్ మండల బీఆర్ఎస్ యువ నాయకులు తమ్మలి రాజు ముదిరాజు ఫైనాన్స్ మేనేజర్ జె.పిరప్ప,వివిధ పార్టీల నాయకులు బంధుమిత్రులు భారీగా హాజరై నూతన వదువరులను ఆశీర్వదించారు.

## బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి గెలుపునకు మద్దతుగా నాయకులు ప్రచారం..

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గెలుపు ఖాయం..**

**రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్**



**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్ అన్నారు.ఆదివారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ లో బూత్ నంబర్ 101కు కోఆర్డినేటర్ గా పని చేశారు. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరుతూ ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ... నియోజక వర్గంలో బీజేపీ పార్టీ బలంగా ఉందన్నారు. ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ ఎస్.విఠల్,కాశీ ముదిరాజ్,శివ కుమార్, నాని, నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ కుమార్ కు అవార్డు..



**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)**అపారమైన అనుభవం గల శాస్త్రవేత్త డాక్టర్ మహేందర్ కుమార్ కు స్వర్ణ భారతిట్రస్ట్ ఆధ్వర్యంలో రైతు నేస్తం అవార్డు లభించింది.భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయిశాఖ మంత్రి తుమ్మల నాశేశ్వర్ రావు,లు అందించారు.తనకు అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు.

## బెల్లంపల్లి నియోజకవర్గం ఐదు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం..



**బెల్లంపల్లి,అక్టోబర్26(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలంలోని రేచిని సమీప గ్రామాల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. రేపల్లెవాడలోని ఓ ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుకు ఇసుకను తరలిస్తుండగా,జిల్లా మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మైనింగ్ సిబ్బంది సురేష్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నారు.పట్టుబడ్డ ట్రాక్టర్లను తాండూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఇసుక అక్రమ రవాణాపై మైనింగ్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన సాబాద విజయ్ కుమార్

**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** ప్రధాని నరేంద్రమోడీ సారధ్యంలోనే బీజేపీ గెలుపు సాధ్యమని రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కోకన్వీనర్ సాబాద విజయ్ కుమార్ అన్నారు. అత్తాపూర్ డివిజన్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమంను థీమ్ విస్తా అపార్ట్మెంట్లో బూత్ నెంబర్ 243 హైదర్ గూడలో బీఎస్ఎస్ సీనియర్ నాయకులు పెంటల సుధాకర్ రెడ్డి స్వామి ఇంట్లో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ప్రస్తుతం ప్రజలందరూ పండుగలు జరుపుకోవడంలో ఉల్లాసంగా ఉన్నారని,ఇటివలే దీపావళి పండుగ చట్ పండుగ జరుపుకున్నామన్నారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందని ఆ ప్రాంతాలలో కూడా దేశ ప్రజలు దీపావళి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారన్నారు. జీఎస్టీ తగ్గింపు ద్వారా కూడా ప్రజలు చాలా సంతోషంగా దీపావళి పండుగ జరుపుకున్నారన్నారు. దేశ ప్రజలకు స్వదేశీ వస్తువులు కొనడంలో కూడా చాలా ముందుకు



వస్తున్నారన్నారు. ప్రస్తుతం బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం 150 వ వసంతాలను కూడా జరుపుకుంటున్నామని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమాన్ని ఈ నెల 31న ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నిరంకుశపాలన మెడలు వంచి తెలంగాణకు స్వతంత్ర్యాన్ని అందించిన విషయాన్ని కూడా గుర్తు చేశారన్నారు. కొమరం భీమ్ నిజాం రజాకర్లతో పోరాడిన ఉద్యమాల గురించి కూడా మాట్లాడారన్నారు. భవిష్యత్తు తరాల కోసం వందేమాతరం గీతంతో సంబంధించిన ఎన్నో కార్యక్రమాలు జరగబోవుచున్నవని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాధ విజయ్ కుమార్,కొలన్ వరదరాజు,రెడ్డి స్వామి,అత్తాపూర్ డివిజన్ బిజెపి కార్యదర్శి మ్యాడం రాము,బబితా,రిషిత్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధికై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటు వేయండి






కార్వాన్ ఎమ్మెల్యే మొహియుద్దీన్

**నాంపల్లి, హైద్రాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)** ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు షేక్‌పేట్ డివిజన్ సూర్య కాలనీలో గ్రూప్ సమావేశానికి ఏఐఎంఐఎం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ కార్పొరేటర్లు మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్ మహమ్మద్ నసీరుద్దీన్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కౌసర్ మొహియుద్దీన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం మెరుగైన అభివృద్ధి మరియు పురోగతి కోసం రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా నిలిచి భారీ మెజారిటీతో బలమైన విజయాన్ని నిర్ధారించడానికి అందరూ ఐక్యంగా నిలబడి హృదయపూర్వకంగా ఓటు వేయాలని నొక్కిచెప్పారు.

# అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు కలెక్టర్








**మెదక్ పట్టణం వెంకటేశ్వర గార్డెన్ బోధన్ రోడ్ మెదక్ ఫంక్షన్ హాల్ నందు లక్కీడ్రా..**

**49 మద్యం షాపులకు లాటరీ కార్యక్రమం నిర్వహణ..**

**మద్యం పాలసీ లాటరీ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్,అక్టోబర్26(సూర్యరేఖ)** అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర గార్డెన్స్,బోధన్ రోడ్,మెదక్ ఫంక్షన్ లాటరీ నిర్వహణ ఏర్పాటులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...2025 -27 సంవత్సరాలకు మెదక్ జిల్లాలోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ ఈనెల 23 ముగిసిందని తెలిపారు. మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం షాపులకు గాను (1420) దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో రూ. 42.60 కోట్ల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు. సోమవారం మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను మెదక్ పట్టణంలోని శ్రీవెంకటేశ్వర గార్డెన్స్ బోధన్ రోడ్,మెదక్ ఫంక్షన్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ సోమవారం ఉదయం 9.30 గంటలకల్లా శ్రీవెంకటేశ్వర గార్డెన్స్ నందు హాజరు కావాలన్నారు. దరఖాస్తుదారులు లేదా ఆర్థరైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రసీదు కమ్ ఎంట్రీ పాస్ ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మందమర్రికి చెందిన డిగ్రీ విద్యార్థుల ప్రతిభ..



**మందమర్రి,అక్టోబర్26(సూర్యరేఖ)** రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు రోజులుగా కాకతీయ యూనివర్సిటీ అనుబంధ విద్యా సంస్థలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో మందమర్రి పట్టణానికి చెందిన ఆడెపు రిషికుమార్,అంకం శ్రీకర్,ఉప్పు అఖిల్,సాయిప్రభాస్,లు ప్రతిభ కనబరిచి మంచిర్యాల జిల్లాకు ద్వితీయ బహుమతిని తీసుకువచ్చారు. వరంగల్ జిల్లా హనుమకొండ క్యాంపస్ గ్రౌండ్ లో మూడు రోజులుగా కాకతీయ యూనివర్సిటీ అనుబంధ విద్య సంస్థల విద్యార్థులకు నిర్వహించిన పేస్ 2సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో మంచిర్యాల జిల్లా మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించారు. ఈ గ్రూపులో మందమర్రి పట్టణానికి చెందిన ఆడెపు రిషికుమార్, అంకం శ్రీకర్,ఉప్పుఅఖిల్,సాయి ప్రభాస్,లు ఉత్తమ ప్రతిభ కనబరిచి రన్నరప్ కప్,ను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయాన్ని ఆస్వాదిస్తూ కళాశాల అధ్యాపకులు,తోటి విద్యార్థులు వీరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఎల్లారెడ్డిగూడలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోరుగా ప్రచారం..




**జూబ్లీహిల్స్,అక్టోబర్27(సూర్యరేఖ)**ఎల్లారెడ్డిగూడ 277 బూత్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇంటింటా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును కాంక్షిస్తూ కెసిఆర్ ప్రభుత్వ ఆయాంలో చేసిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యమని పేర్కొన్నారు. తాము ఎల్లారెడ్డిగూడెంలో నిర్వహిస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చేసిన అభివృద్ధితో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయం..

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్**

**ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు బన్నాల**





**జూబ్లీహిల్స్,అక్టోబర్26(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ 294,295,296 పోలింగ్ భూత్ లలో ఇంట్టింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ...హైదరాబాద్ నగరంలో కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరుతూ ఇంటింటి ఓట్ల వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ ప్రచారంలో భూత్ ఇంచార్జిలు ఎదుల కొండల్ రెడ్డి, మాస శేఖర్,చేర్యాల శ్రీనివాస్,కోకొండ జగన్,శ్యాం, బంటి,స్థానిక నాయకులు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య కుటుంబాన్ని పరామర్శించిన అదనపు ఎస్పీ ఎస్.మహేందర్





**మెదక్,అక్టోబర్26(సూర్యరేఖ)** పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆదివారం మెదక్ టౌన్‌లో పోలీస్ అమరవీరుడు హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య కుటుంబాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మహేందర్ ముందుగా అమరవీరుడు పెంటయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, జీవన పరిస్థితులను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి,పోలీసులు ఎల్లప్పుడూ అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. 1997 నవంబర్ 17వ తేదీన నక్సలైట్ల కదలికలపై సమాచారం అందుకొని విధి నిర్వహణలో బయలుదేరిన సందర్భంలో, శివంపేట్ మండలంలోని పిలుట్ల వద్ద జరిగిన బాంబు దాడిలో (6గురు)అప్పటి తూప్రాన్ డిఎస్పి ఎం. బాల సుబ్రహ్మణ్యం,తూప్రాన్ సీఐ వై.వెంకట స్వామి,ఎస్బి హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య శివంపేట్ కానిస్టేబుల్, లు లక్ష్మనాయక్,శ్రీనివాస్ రావు,సుజాయత్ అలీ, ఆదాడిలో విరమరణం పొందారు.విధి పట్ల కట్టుబాటుతో ప్రాణత్యాగం చేసిన వారి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని అదనపు ఎస్పీ పేర్కొన్నారు.అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ,జిల్లా పోలీసులు ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా అమరవీరుల కుటుంబాలను పరామర్శించడం ద్వారా వారి సేవలను గుర్తుచేసుకుంటారని తెలిపారు.మీరు కూడా మా పోలీస్ కుటుంబంలో భాగమే.ఎలాంటి సమస్యలైనా నిరభ్యంతరంగా పోలీస్ అధికారులను సంప్రదించాలని వారి కుటుంబ సభ్యులను తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్,మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# రహదారిపై వీధి కుక్కల స్వైర విహారం





**గుంపులుగా ఉన్న కుక్కలమందను చూసి భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు..**

**-వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలి.**

**నారాయణపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో రహదారి పొడవున వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతున్న సందర్భంలో గ్రామస్తులు,రహదారి పొడవున వెళ్లే ప్రయాణికులు,పంటపొలాలకు వెళ్లే రైతులు,కూలీలు,భయభ్రాంతులకు గురి చెందుతున్నారు.అందులో భాగంగా గ్రామంలో ఇదివరకు పిల్లలు,పెద్దలు,కుక్క కాటుకు గురి అయ్యి మండల కేంద్రంలో,అటు జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సందర్భం నెలకొంది,గ్రామాలలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉన్నందున పిల్లలు,పెద్దలు,ఇంటి నుండి బయటకు వెళ్లాలన్న భయానికి గురిఅవుతున్నారు.పంట పొలాల దగ్గర రైతు కూలీలు మహిళలు మాట్లాడుతూ...పంట పొలాల దగ్గర భోజనం డబ్బాలు,ఎత్తుకెళ్తున్నాయని తెలిపారు.అందులో భాగంగా గొర్రె కాపరులు మాట్లాడుతూ...గొర్రె మందల దగ్గర చిన్న గొర్రె పిల్లలని,ఎత్తుకెళ్లి తింటున్నాయని, ఏసమయంలో ఎటు వైపు నుండి కుక్కలు మందలుగా వస్తాయో అర్థంకాని పరిస్థితి ఉందని తెలిపారు.గ్రామంలో ఏ గల్లీలో చూసిన గుంపులుగాకుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయని,ఈ వీధి కుక్కల భారీ నుండి రక్షించే వారు ఎవరు లేరా అని,గ్రామ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పేకాట రాయుళ్లపై రేగోడ్ పోలీస్ ల ఉక్కుపాదం

**యువకులు పేకాట మోజులో పడి, కుటుంబాలను విఛ్ఛిన్నం చేసుకోవద్దు.. అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి**



**మెదక్,అక్టోబర్26(సూర్యరేఖ)** ఆల్లాదుర్గ్ సర్కిల్ పరిసరాలలో జూదం ఆడే వారిపై కఠినమైన చర్యలు తప్పవని అల్లాదుర్గ్ సీఐ రేణుక రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం కొండాపూర్ గ్రామ శివారులో ఒక షెడ్డులో రేగోడ్ పోలీసులు జరిపిన రైడ్ లో పటాన్ చేరుకు చెందిన నందు లవ్య, రోహిత్,లు హైదరాబాద్, పటాన్ చేరు శంకర్ పల్లి,జనవాడ,చేవెళ్ల,అల్వాల్ ప్రాంతంలో నివసిస్తున్న కొందరు యువకులను పేకాట ఆడించగ వారిని పట్టుకొని ఇక్కడ పేకాట ఆడుతున్న 19 మంది యువకులపై కేసు నమోదు చేశారు.ఈ కేసులో నగదును రూ.2,19,000, సెల్ ఫోన్లు, కారు,ఆటో బైక్ అన్నిటిని స్వాధీన చేసుకొని కోర్టులో డిపాజిట్ చేయడం జరిగింది.మెదక్ జిల్లాలో ఎక్కడ పేకాట ఆడిన గట్టి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.పేకాట ఆడుకోవడానికి స్థలమిచ్చిన వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు అట్టి ప్రదేశాన్ని ఆర్డిఓ అనుమతి తీసుకుని సీజ్ చేస్తావని తెలిపారు. పేకాట మోజులో పడి కుటుంబాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారు. యువకులందరూ క్రమశిక్షణతో మెలగాలని సిఐ రేణుక రెడ్డి తెలిపారు.రేగోడ్ మండలం,అల్లాదుర్గ్ సర్కిల్ పరిసరాలలో జూదం ఆడే యువకులపై కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు..

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి..

**టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**క్యాండిల్ ర్యాలీతో పోలీస్ అమర వీరులకు నివాళులు..**

**జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్**



**నారాయణపేట,అక్టోబర్26(సూర్యరేఖ)** పోలీస్ అమరవీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లగ్ డే) వారోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సావర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు పోలీసులు,యువత అందరూ కలిసి క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రజాల రక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో బాధ్యతలు నిర్వర్తిస్తూ విధి నిర్వహణలో భాగంగా పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంఘ విద్రో హశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీస్ అమరవీరులను స్మ రించుకుంటూ జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ సవర్కర్ చౌరస్తా నుండి సత్యనారాయణ చౌరస్తా వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించి పోలీస్ అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శివ శంకర్,శ్వేత,శిరీష,అడ్వకేట్ రఘువీర్ యాదవ్, విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ యువత, ప్రజలు,నారాయణపేట పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

## మీ ఓటు కూల్చే కాంగ్రెస్ వారికా,కట్టే ఇచ్చే బీజేపీ వారికా ఒక్కసారి ఆలోచించి ఓటు వేయండి..

**వెంకటేష్ యాదవ్..**



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్ 26 (సూర్యరేఖ)** భక్తి భావంతో పెద్దమ్మ గుడిని నిర్మించి ప్రజల క్షేమం కోరే భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి వారికీ ఓటు వేదమా కుట్రలు కుతంత్రాలతో పేదల బడుగు బలహీన వర్గాల ఇండ్లను దేవాలయాలను కూల్చేస్తూ పూటకో మాట మర్చి చెప్పి ప్రజలను వంచించే కాంగ్రెస్ పార్టీకీ ఓటు వేదమా అనే విషయం ఓటు వేసేముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు,విజ్ఞులు,మహాశయులు ఒక్కసారి ఆలోచించాలని భారతీయ జనతా పార్టీ కార్వాన్ నియోజకవర్గం జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ...జూబ్లీహిల్స్ నియోజకవర్గం మెరుగైన అభివృద్ధికి,ప్రాంత ప్రజల పురోగతి కోసం రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనున్నాని అందరికి అందుబాటులో ఉంటూ కష్టించి పనిచేసే లంకాల దీపక్ రెడ్డికి మద్దతుగా నిలిచి భారీ మెజారిటీతో బలమైన విజయాన్ని సాధించడానికి అందరూ ఐక్యంగా నిలబడి హృదయ పూర్వకంగా ఓటు వేయాలని వెంకటేష్ యాదవ్ నొక్కిచెప్పారు.

## బైక్ నుంచి కిందపడి వ్యక్తి మృతి..



**నారాయణపేట,అక్టోబర్26 (సూర్యరేఖ)** బైకు పై నుంచి కింద పడి చికిత్స పొందుతూ మృతి చెందదు.ఈ ఘటన నర్వ మండలం,ఉందేకోడ్ గ్రామంలో గతవారం రోజుల క్రింద ఉందేకోడ్ నుంచి మరికెల్ వెళ్లే రోడ్డులో గాజులయ్య తండా వాసులు ఇరువైపుల ఉన్న చెట్లకు పశువులను కట్టి వేశారు.బైక్ పై వెళుతున్న మొట్టి నర్సిములు (52)అదుపు తప్పి కింద పడడంతో తీవ్రగాయాలు. అతడిని మెరుగైన వైద్యం కోసం,హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు.చికిత్స చేస్తుండగా ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రైతులు నిర్లక్ష్యంగా రోడ్డు ఇరువైపులా చెట్లకు పశువులను కట్టి వేయడం వలన ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడం జరిగిందని, గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మును ముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగుచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.మొటీ నర్సిములు గ్రామపం చాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా గత కొంతకాలంగా పనిచేస్తున్నాడు. ఇప్పుడు అతను మరణించడంతో కుటుంబ సభ్యులు పెద్దదిక్కుకోల్పో యిందిని,వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## మాము చికెన్ మటన్ సెంటర్ ప్రారంభం







**అందోల్,అక్టోబర్26(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలో మాము చికెన్,మటన్ మాసం దుకాణంను ఫసియొద్దీన్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మైనార్టీ యువ నాయకుడు మక్షుద్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకుడు ఫసియొద్దీన్ మాట్లాడుతూ...మాంసాన్ని ఆర్డర్ పై తక్కువ ధరలో అందిస్తామన్నారు.దుకాణం ప్రారంభోత్సవానికి కాపు విట్టల్ రెడ్డి,అందోల్ నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం కురుమ,రాయికోడు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు తమ్మలి రాజు,నాగ్వర్ ప్రవీణ్,జహీర్,జంగికే మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజు,మాజీ ఎంపిటిసి పాండరీ,రాయికోడ్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,అభిమానులు,బంధుమిత్రులు భారీగా పాల్గొని అన్నదానం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పోరాడి బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం



**బీసీ,ఎస్సీ,ఎస్టీ జేసీ నాయకులు**

**మంచిర్యాల,అక్టోబర్26(సూర్యరేఖ)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడి బీసీ రిజర్వేషన్లను సాధించుకుందామని బీసీ,ఎస్సీ,ఎస్టీ,జేఏసీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఎదునూరీ రమేష్,లు అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించడానికి 9వ షెడ్యూల్లో రిజర్వేషన్ల బిల్లును కేంద్ర ప్రభుత్వం చేర్చాలని,రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల సాధన సమితి డాక్టర్ విశారదన్ మహారాజ్,మాజీ జస్టిస్ ఈశ్వరయ్య,రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ల భారీ ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కాబోతున్నామన్నారు. మంచిర్యాల జిల్లాలోనూ ధర్నాలు,రిలే దీక్షలు త్వరలో బీసీ రిజర్వేషన్ల నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. బీసీ రిజర్వేషన్లకు బిల్లుపై తెలంగాణ ఎంపీలు పార్లమెంట్లో లేవనెత్తాలని డిమాండ్ చేశారు. 10 శాతం లేని అగ్రకులాలైన రెడ్డి, వెలమదొరలు భూమి రాజ్యం సంపద పరిశ్రమలు అన్ని వారి కబంధ హస్తాల్లో ఉంటే 90 శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీలకు బానిసత్వం మిగిలింది అన్నారు. ఉత్పత్తి కులాలైన బీసీలకు తరతరాలుగా అన్యాయం జరుగుతుందని విద్యా,ఉద్యోగ రిజర్వేషన్లతో పాటు రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లపై ఏకమై తమ పోరాటానికి భాగస్వాములై మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ,జేఏసీ జిల్లా కార్యదర్శి,మంచర్ల సదానందం జిల్లా నాయకులు నందిపాటి రాజు రేగుంట రాకేష్,తాళ్ళపెల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భవిష్యత్తుకు మూలస్తంభం యువత







**ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మందమర్రి,అక్టోబర్26(సూర్యరేఖ)** యువత సమాజ భవిష్యత్తుకు మూలస్తంభం అని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. కాసిపేట మండలంలో ఆదివారం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కలిసి విజేత జట్లకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ....క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం,టీమ్ స్పిరిట్ పెరుగుతాయని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండి,శారీరక మానసిక ఆరోగ్యంతో ముందుకు సాగాలని అన్నారు. అలాగే ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ..ప్రాంత యువత క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తి ప్రశంసనీయమని,క్రీడల ద్వారా సామాజిక సమైక్యత, స్నేహబంధం బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్



నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

# పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే





**జర్నలిజంలో నైతికత అవసరం..**
**డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి..**
**టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**

**హైదరాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)** పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే.. పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పత్రికలు ఎన్ని వచ్చినా,పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆపత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు. ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ... సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి నిజాయితీ ఖచ్చితత్వం నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం,వార్తా మూలాలను ధృవీకరించుకోవడం నిష్పాక్షికంగా నివేదించడం సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని,ఆవైపుగా మీడియా సంస్థలు, జర్నలిస్టులు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,ఐజీ రమేష్ రెడ్డి,గజల్ శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్,తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్, జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్,హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్



**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం తనకెంతో సంతోషాన్నిస్తుందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు. ఆదివారం పలు శుభకార్యాలకు ఆయన హాజరయ్యారు. అందులో భాగంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మీగూడకు చెందిన ఎగ్గే శ్రీకాంత్ వివాహానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎగ్గే మహేష్ తో పాటు బెల్లంపల్లి వెంకటేష్,శ్రీను,అప్ప,కుమారస్వామి రిషి మల్లికార్జున్,తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎదురు ఎదురుగా వస్తున్న ఆటోలు డీకొని ఐదుగురికి తీవ్రగాయాలు..





**కొల్చారం,అక్టోబర్26(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని ప్రధాన జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ఎదురెదురుగా వస్తున్న ఆటోలు ఢీకొని ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ జగద్గిరిగుట్టకు చెందిన ప్యాటా సాయికుమార్,శ్రీకాంత్,అశోక్,లకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరం అభినందనీయం..

**ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..320 మంది వైద్య సేవలు**



**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్పూర్ హనుమాన్ దేవాలయం ఆవరణలో ఆదివారం ద్వారా ఫౌండేషన్,రైనా క్లినిక్,థైరో కేర్ డైగ్నోస్టిక్స్ సెంటర్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని చేవెళ్ల బిజెపి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి,కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజు,లు ప్రారంభించారు. స్థానిక ప్రాంతాలకు చెందిన 320 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు. కంటి,దంత,చిన్నపిల్లల వైద్య బృందంతో పాటు జనరల్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు ద్వారా ఫౌండేషన్ నిర్వాహకుడు పవన్ సాయితో పాటు వైద్య బృందాన్ని అభినందించారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా డ్రగ్స్ పట్టివేత..



**శంషాబాద్,అక్టోబర్26(సూర్యరేఖ)** శంషాబాద్ విమానాశ్రయంలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. మొత్తం 4.15 కిలోల హైడ్రోపోనిక్స్ గంజాయిని పట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఆదివారం బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ భారత ప్రయాణికుడిని తనిఖీ చేయగా హైడ్రోపోనిక్ గంజాయి తరలిస్తున్నట్లు డిఆర్ఎ అధికారులు స్కానింగ్ లో కనుగొన్నారు. వెంటనే అప్రమత్తమైన డీఆర్ఎ అధికారులు ప్రయాణికుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రత్యేకంగా తయారు చేసిన సూట్కేసు రహస్య పొరలో డ్రగ్స్ ప్యాకెట్లు దొరికాయి. దీని విలువ రూ. 4.15 కోట్లు ఉంటుందని డీఆర్ఎ అధికారులు తెలిపారు. ప్రయాణికుడిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసిన డీఆర్ఎ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# రెండో రోజూ కొనసాగుతున్న ఆర్టీఏ అధికారులు దాడులు






**నాలుగు బస్సులు సీజ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** ప్రైవేటు బస్సులపై ఆర్టీఏ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం నేపథ్యంలో రవాణాశాఖ అధికారులు రెండో రోజు తనిఖీలు చేపట్టారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో ఆదివారం నిర్వహించిన తనిఖీలో నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న నాలుగు బస్సులను అధికారులు సీజ్ చేశారు.ఎమర్జన్సీ డోర్ల పనితీరును పరిశీలించారు. అత్యవసర సమయాలలో గాజు అద్దాలను పగులగొట్టేందుకు అవసరమైన బ్రేకర్లు అందుబాటులో ఉన్నాయో లేవా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా బండ్లగూడ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్లు సురేష్ కుమార్ మాట్లాడుతూ లగేజీ ప్రదేశాల్లో మండే పదార్థాలు,చట్ట విరుద్ధమైన వస్తువులను రవాణా చేయకుడదని సూచించారు. బస్సు రిజిస్ట్రేషన్ పత్రాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.బస్సు బయలుదేరడానికి ముందు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించుకోవాలని తెలిపారు.

# ఔటర్‌పై తగలబడ్డ కారు..పూర్తిగా దగ్ధం

**ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు..**

**భారీగా ట్రాఫిక్ జామ్..**



**రాజేంద్రనగర్,అక్టోబర్26(సూర్యరేఖ)** నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో ఘోరం జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డుపై వేగంగా దూసుకెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి.దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కారును ఆకస్మాత్తుగా ఆపేశాడు.కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులు బయటకు దిగేశారు.నిమిషాల వ్యవధిలో కారు పూర్తిగా దగ్ధమైంది.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది.అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది.కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు ప్రాణాలతో బయటపడడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాద ఘటనతో ఔటర్ రింగ్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది.పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.రెండు రోజుల క్రితం కర్నూల్ జిల్లాలో వీ కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి19మంది సజీవదహనమైన సంగతి తెలిసిందే.నిన్న పెద్ద అంబర్‌పేట్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై న్యూగో అనే ఎలక్ట్రిక్ బస్సు బోల్తా పడిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

# కాంగ్రెస్‌లో కుర్చీలాట!

**మంచిర్యాల :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో వర్గపోరుతో సతమతమవుతున్న ఆ పార్టీకి కాంగ్రెస్ జిల్లా కమిటీ(డీసీసీ) అధ్యక్ష పదవుల ఎంపిక కొత్త తలనొప్పిగా మారనున్నది. మంచిర్యాల జిల్లాలో 29 మంది, నిర్మల్ జిల్లాలో 17 మంది, ఆసిఫాబాద్ జిల్లాలో 32 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 12మంది డీసీసీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేసుకున్నారు. అధికార పార్టీలో డీసీసీ పదవికి గతంలో ఎన్నడూ లేనంతగా పోటీ పెరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యేలు సైతం రంగ ప్రవేశం చేశారు. ఎవరికి వారు తమ వర్గానికి చెందిన నాయకుడికి అధ్యక్ష పదవి వచ్చేందుకు పట్టుబిగిస్తున్నారు. ఇటీవల అన్ని జిల్లాల్లో ఏఐసీసీ అబ్జర్వర్ల కమిటీలు పర్యటించాయి. మూడు రోజుల పాటు స్థానికంగా ఉండి పార్టీకి చెందిన ముఖ్య నాయకుల అభిప్రాయాలు సేకరించడంతో పాటు డీసీసీ రేసులో ఉన్న నాయకులను ప్రత్యక్షంగా కలిసి వారితో మాట్లాడారు. ఈ మేరకు కొన్ని పేర్లను ఫైనల్ చేసి సీల్డ్ కవర్‌లలో ఏఐసీసీకి అందజేయనున్నారు. దీంతో డీసీసీ పదవులు ఎవరిని వరిస్తాయన్నది 'హస్తం'లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**పట్టు బిగిస్తున్న నేతలు..**

పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకం చేపట్టనున్నది. దీంతో పార్టీ కోసం కష్టపడిన నాయకులు, అ సెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల సమయంలో పదవులు ఆశించి భంగపడిన నాయకులు దరఖాస్తులు చేసుకున్నారు. ఎవరికి వారు అధ్య క్ష పదవి తమకే వస్తుందన్న ధీమాతో ఉన్నా రు. దీంతో స్థానిక రాజకీయ ముఖ చిత్రం ఒక్కసారిగా మారిపోయింది. మంచిర్యాల జిల్లాలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే పీఎస్ఆర్ వర్గాల మధ్య డీసీసీ ఎంపిక కోసం పోటీ నెలకొంది. పీఎస్ఆర్ చెన్నూర్‌కు చెందిన తన అనుచరుడు, కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉంటున్న నాయకుడికి డీసీసీ ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నారు. మంత్రి వివేక్ మాత్రం క్యాతన్‌పల్లికి చెందిన తన అనుచరుడు లేదా మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ సీనియర్ నాయకుడికి డీసీసీ కట్టబెట్టాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే పీఎస్ఆర్ సతీమణి సురేఖ ప్రస్తుత డీసీసీగా ఉన్న నేపథ్యంలో ఆయన వర్గానికి చెందిన నాయకుడికే పదవి ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తుంది. పైగా ఆయన ఆరోగ్యం బాగోలేకపోవడం, మంత్రి పదవి కూడా ఇవ్వనందున ఈసారైనా పీఎస్ఆర్ వర్గానికి ప్రియార్టీ దక్కాల్సిందే అంటూ ఆయన వర్గం నాయకులు పట్టుబడుతు న్నారు. అసలు డీసీసీ సురేఖనే కొనసాగిస్తే బాగుంటుందని సైతం చెప్పుకుంటున్నారు. కానీ మంత్రి స్థాయిలో ఒత్తిడి మేరకు ఆయన వర్గానికి చెందిన నాయకులకే పదవి వచ్చే అవకాశాలున్నాయన్న ప్రచారం స్థానికంగా జరుగుతున్నది.

**ఆదిలాబాద్‌లో ఎవరికివారుగా ప్రయత్నాలు**

ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కంది శ్రీనివాస్‌రెడ్డి డీసీసీ పదవి కోసం కాచుకొని కూర్చున్నారన్న చర్చ ఎప్పటి నుంచో జరుగుతుంది. కాగా ఆయనతో పాటు ఆదిలాబాద్ నుంచి పార్టీ సీనియర్ నాయకుడు కిసాన్ సెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచ శ్రీకాంత్‌రెడ్డి సైతం రేసులో ఉన్నారు. మాజీ ఎంపీ సోయం బాపురావుతో పాటు, ఒకప్పుడు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నరేశ్ జాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి కూడా పోటీలో ఉన్నారు. కాగా, పార్టీ కోసం ముందు నుంచి కష్టపడుతున్న వారికే అవకాశం ఇస్తామని రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ చెప్పారు. దీంతో బోరంచ శ్రీకాంత్‌రెడ్డి లేదా నరేశ్‌జాదవ్‌లకే పదవి దక్కచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నాయకులు ఎవరికి వారు పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఆసిఫాబాద్‌లో ఐదేళ్లుగా పార్టీలో ఉన్నవారికే..!**

ఆసిఫాబాద్ జిల్లాలో తిర్యాణికి చెందిన అనిల్ గౌడ్, ఆసిఫాబాద్‌కు చెందిన బాలేశ్వర్‌గౌడ్, మసాదే చరన్, వసంత్‌ఖుమార్, రెబ్బెనకు చెందిన దుర్గం సోమయ్య, చెన్న సోమశేఖర్, జైనూర్ ఏఎంపీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రేసులో ఉన్నారు. కాగా, ప్రస్తుత డీసీసీ విశ్వప్రసాద్‌రావుకే మరోసారి అవకాశం ఇవ్వాలనే డిమాండ్ ఇక్కడ వినిపిస్తున్నది. కొత్తగా చాన్స్ ఇవ్వాల్సి వస్తే ఆ పదవికి వారు ఏ మేరకు న్యాయం చేస్తారన్న ఆలోచన అధిష్టానం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్‌కు డీసీసీ బాధ్యతలు అప్పగించాలని ఓ వర్గం కోరుకున్నప్పటికీ జిల్లా పార్టీలో ఐదేళ్లుగా ఉన్న వారికే అవకాశం ఇవ్వాలనే నిబంధనతో ఆయన్ని పక్కనే పెట్టే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**నిర్మల్‌లో ఎవరికో..**

నిర్మల్ జిల్లాలో ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, సారం గాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ఖానాపూర్‌కు చెందిన దయానంద్, భైంసా పట్టణానికి ఆనందరావు పటేల్‌ల పేర్లు డీసీసీ రేసులో ప్రధానంగా వినిపిస్తున్నాయి. ముందు నుంచి జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీహరిరావుకే డీసీసీ ఇవ్వాలనే డిమాండ్ స్థానికంగా వినిపిస్తున్నది. ఆయన నిర్మల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నేపథ్యంలో పార్టీలో సీనియర్లుగా ఉన్న వేరే నాయకులకు అవకాశం ఇవ్వాలన్న వాదన సైతం తెరపైకి వచ్చింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకే ఈ బాధ్యతలు సైతం అప్పగించాలని ఓ వర్గం కోరుకుంటుంది.

**ఎవరిని వరించేనో..**

తీవ్రమై పోటీ నేపథ్యంలో డీసీసీ అధ్యక్ష పదవులు ఎవరిని వరిస్తాయోనన్న ఉత్కంఠ నెలకొంది. ఓ వర్గానికి చెందిన నాయకుడికి ఇస్తే, మరో వర్గానికి దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ మేరకు కాం గ్రెస్ పార్టీ ఎలా ముందుకు వెళ్తుందన్నది ఆసక్తిగా మా రింది. పదవి ఆశించి భంగపడిన నేతలను బుజ్జగిం చడంపై పార్టీ దృష్టిసారించనున్నట్లు సమాచారం. పదవి ఎవరికి వచ్చినా అంతా కలిసి పని చేసేలా సయోధ్య కుదర్చాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జి మంత్రులు, మంత్రులను ఆదేశించినట్లు తెలిసింది. డీసీసీ చైర్మన్ పదవి కోసం దరఖాస్తు చేసుకున్న నాయకులు పైరవీలు సైతం గట్టిగానే చేస్తున్నారన్న ప్రచారం జరుగుతున్నది.

సన్నిహిత ఎమ్మెల్యేలు, మంత్రులను కలుసుకొని డీసీసీ పదవి దక్కించుకునే పనుల్లో ఆశావాహులు ఉన్నట్లు తెలుస్తున్నది. కాగా, ఏఐసీసీ డీసీసీ అధ్యక్షుల నియామకం చేయనున్నది. ఈ మేరకు అన్ని జిల్లాల నుంచి అబ్జర్వర్ల కమిటీలో సీల్డ్ కవర్‌లలో జిల్లాకు నాలుగు నుంచి ఆరు పేర్లను అదిష్టానానికి ప్రతిపాదించనున్నాయి. తుది నిర్ణయం అధిష్టానం తీసుకోనున్నది. ఈ నెలాఖరుగా డీసీసీపై ప్రకటనలు వచ్చే అవకాశాలుండడంతో ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే వర్గపోరు తారాస్థాయికి చేరిన నేపథ్యంలో డీసీసీ పదవులు పార్టీలో కొత్త గొడవలు తీసుకువస్తాయా వర్గపోరుకు మరింత ఆజ్యం పోస్తాయా లేకపోతే అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటాయా అన్నది ఆసక్తిగా మారింది.

## పురపాలికలకు నిధుల వరద



**ఖమ్మం :** రాష్ట్రంలోని పట్టణాలు, నగరాల రూపురేఖలు మార్చేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. నిధుల లేమితో స్తంభించిన అభివృద్ధికి తిరిగి ఊపందుకునేలా ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన ప్రకటనకు అనుగుణం గా తక్షణమే నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నగరాలు, పట్టణాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయగా, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిసింది. ఈమేరకు రెండు నెలల క్రితమే ప్రభుత్వం ప్రతిపాదనలు స్వీకరించగా వాటికి మరికొంత మొత్తాన్ని కలిపి నిధులు కేటాయించేలా ప్రభుత్వం సీడీఏఎంకు సూచించినట్లు సమాచారం.

**కేఎంసీకి రూ.50 కోట్లు**

ఖమ్మం నగర పాలక సంస్థ నుంచి రూ.40 కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలను అధికారులు పంపించారు. కానీ రాష్ట్రంలోని అన్ని కార్పొరేషన్లకు ఒకే రకంగా నిధులు ఇవ్వాలనే ప్రభుత్వ సూచనలతో కేఎంసీకి రూ.50 కోట్లు కేటాయించినటుల్ సమాచారం. ఈ నిధులతో కార్పొరేషన్ పరిధిలో పెండింగ్ ఉన్న డ్రెయినేజీలు, రోడ్లు, కూడళ్ల సుందరీకరణ వంటి పనులు చేపడుతారు.

**కొత్త పట్టణాలకే సింహభాగం**

నిధుల కేటాయింపులో భాంగా ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, అభివృద్ధిలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రధాన దృష్టి సారించింది. ఈక్రమంలోనే కొన్ని పురపాలక సంస్థలకు తక్షణమే నిధులను మంజూరు చేస్తూ జీఓలు విడుదలయ్యాయి. జిల్లాలోని ఏదులాపురం మున్సిపాలిటీకి ఏకంగా రూ.15 కోట్లు మంజూరు చేయడం విశే షం. ఈ నిధులను పార్కులు, అంతర్గత రోడ్లు, డ్రెయినేజీల వ్యవస్థ బలోపేతంతో పాటు విలీన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**నేరుగా అనుమతులు**

అభివృద్ధి పనుల కోసం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుండి పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో పరిశీలించి నేరుగా పరిపాలనా అనుమతులు ఇవ్వనుంది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు స్థానిక పాలకవర్గాల నుండే అనుమతులు తీసుకుంటుంటారు. కానీ ఇప్పుడు పాలకవర్గాలు, ప్రత్యేక అధికారులతో సంబంధం లేకుండానే ప్రభుత్వమే నేరుగా పనులు అనుమతి ఇవ్వనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలిసింది. అంతేకాక పనులు పూర్తయిన వెంటనే నిధులు మంజూరు చేస్తారని సమాచారం.

**రెండు రోజుల్లో....**

జిల్లాలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఏదులాపురం, మధిర, సత్తుపల్లి, వైరా, కల్లూరు మున్సిపాలిటీలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం ఏదులాపురం మున్సిపాలిటీకే రూ.15 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేఎంసీకి రూ.50కోట్లు కేటాయించినట్లు చెబుతున్నా ఉత్తర్వులు రాలేదు. మిగతా మున్సిపాలిటీలకు సంబంధించి కూడా ఉత్తర్వులు వెలువడలేదు. అయితే, కేఎంసీతో పాటు ఆయా మున్సిపాలిటీల నుండి మరికొన్ని పనులకు ప్రతిపాదనలు పంపిస్తే నిధుల కేటాయింపు ఉత్తర్వులు జారీ అవుతాయని, ఇదంతా రెండు, మూడు రోజుల్లో పూర్తవుతుందని మున్సిపల్ అధికారుల్లో చర్చ జరుగుతోంది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలి

## పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కర్రు సురేష్

**పెద్దపల్లి :** జిల్లా సబ్ రిజిస్ట్రార్‌ను మోసం చేసి పీఆర్‌టీయూ (టీఎస్) హౌసింగ్ బోర్డు సొసైటీకి చెందిన ఓపెన్ ప్లాట్లను అక్రమంగా బయట వ్యక్తులకు విక్రయించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి అవినీతిపై విచారణ జరిపించాలని పీఆర్‌టీయూ తెలంగాణ ప్రెసిడెంట్, కంటెస్టెడ్ అభ్యర్థి కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లో ఉపాధ్యాయ సంఘ సొసైటీ ఓపెన్ ప్లాట్ల అమ్మకంలో శ్రీపాల్ రెడ్డి బూటకపు తీర్మానాలు చేసి, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జాలి మహేందర్ రెడ్డి, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కమలాకరరావు, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్రావు సంతకాలను ఫోర్జరీ చేశారని ఆరోపించారు. బాధ్యతాయుత పదవిలో ఉండి నీచపనులు చేయడం సభ్య సమాజానికి అవమానకరమన్నారు. ఇలాంటి అవినీతిపరులకు చట్టసభల్లో కొనసాగే అర్హతలేదని పేర్కొన్నారు. సంఘ నాయకుల అక్రమాలను ఎండగడుతున్న వారిని క్రమశిక్షణ చర్యల పేరుతో తొలగిస్తూ, అక్రమ నియామకాలతో సంఘ నియమావళిని తుంగలో తొక్కుతున్నారని దుయ్యబట్టారు. 2019 నుంచి సంఘ బైలా, నూతన మేనేజిమెంటు కమిటీ అప్రూవల్ కాలేదని రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అనధికార వ్యక్తులుగానే పరిగణించబడతారని స్పష్టం చేశారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల అసమర్ధత, అవగాహనలోపం, తీవ్ర నిర్లక్ష్యం వలన సంఘ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సభ్యత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమాలపై కమిషనర్ అండ్ ఐజీ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖకి, జీఏడీకి ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఒంటెద్దు పోకడలతో వెళుతూ సంఘానికి నష్టం జరిగేతే, పోరాటాన్ని తీవ్రతరం చేసి త్వరలోనే పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సంఘం అన్ని జిల్లా శాఖలకు ఎన్నికలు నిర్వహించి రాష్ట్ర సంఘాన్ని స్వాధీనం చేసుకుటామని హెచ్చరిం చారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు బొంతల సతీష్, బాబు, వంతడుపుల రఘు, సత్యనారాయణ, కుంట రామన్న, మోగురం సుధాకర్, శ్రీధర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమౌళి, రఘుబాబు, శ్రీనివాస్ రెడ్డి, ఆడెపు రవి, నాగరాజు, కిష్టయ్య, మల్లేశ్, రామన్న, ఓదెలు, సతీష్ కుమార్, అరుణ్, కేశవ్, కృష్ణ, రవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## 38 బడులకు ఫైవ్‌స్టార్ రేటింగ్



**కమ్మర్‌పల్లి:** స్వచ్ఛతకు పెద్దపీట వేసేందుకు కేంద్రప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచి అవగాహన కా ర్యక్రమాలను ప్రోత్సహి స్తోంది. ఈక్రమంలో స్వచ్ఛతలో మెరుగ్గా ఉండే బడులకు 'స్వచ్ఛ ఏవమ్ హరి త విద్యాలయ రేటింగ్(ఎస్‌హెచ్‌వీఆర్)' పేరుతో ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించింది. ప్రస్తుత విద్యా సంవత్సరం జిల్లా లోని సుమారు 1812 ప్రభుత్వ, ప్రయివేటు బడులు ఆన్‌లైన్ ప్రక్రియలో పాల్గొనగా, 38 పాఠశాలలు ఫైవ్‌స్టార్ రేటింగ్ సాధించాయి. స్వచ్ఛతకు సంబంధించిన ఆరు అంశాలను పరిగణనలోకి తీసుకుని అందులోనుంచి 60 ప్రశ్నలను ఆన్‌లైన్ ప్రక్రియలో ప్రశ్నించారు. ప్రభుత్వ, ప్రయివేట్ బడుల హెచ్ఎంలు తాగునీరు, మరుగుదొడ్లు, చేతు ల శుభ్రత, బడి ఆవరణ శుభ్రత నిర్వహణ, ప్రవర్తన మార్పు, మంచి అలవాట్లు, విద్యార్థుల నడవడిక, ఎకో క్లబ్ ఏర్పాటు లాంటి ఆరు విభాగాల్లోని 60 ప్రశ్నలకు ఆన్‌లైన్ ద్వారా సమాధానాలు సమర్పించారు. ఇందుకు అవసరమైన ఫోటోలు అప్‌లో డ్ చేశారు. వాటిల్లో మెరుగ్గా ఉండే వాటికి మార్కు ల ఆధారంగా కేంద్రం వాటిని ఎంపిక చేసింది.

**జాతీయస్థాయిలో 200 పాఠశాలలు..**

జిల్లాల్లో ఫైవ్ స్టార్ రేటింగ్ పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ప్రత్యేక బృందం భౌతిక పరిశీలన చేసి ప్రతి జిల్లా నుంచి 8 పాఠశాలల(గ్రామీణ ప్రాంతం నుంచి ఆరు, పట్టణ ప్రాంతం నుంచి రెండు)ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు. ప్రతి రాష్ట్రం నుంచి 20 పాఠశాలలను జాతీయస్థాయికి ఎంపిక చేశారు. జాతీయ స్థాయిలో 200 పాఠశాలలను ఎంపిక చేసి అవార్డు అందజేస్తారు. జాతీయ స్థాయిలో ఎంపికై న పాఠశాలలకు దేశ రాజధాని ఢిల్లీలో అవార్డులను ప్రదానం చేస్తారు. రూ. 1లక్ష స్కూల్ గ్రాంట్‌గా ఇస్తారు. 200 ఉత్తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులను జాతీయస్థాయి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలకు ఎక్స్‌పోజర్ విజిట్(క్షేత్ర సందర్శన)కు తీసుకెళ్తారు.





# అప్పుడు నీడ పోయింది.. ఇప్పుడు గేదె దెయ్యం

తెలుగులో ఇప్పటివరకు చాలా హారర్ సినిమాలు వచ్చాయి. దాదాపుగా ప్రతిదానిలోనూ పెద్దవాళ్లు లేదంటే ఓ వయసు ఉండే పిల్లలు చనిపోయి దెయ్యాలుగా మారడం చూస్తుంటాం. కానీ 9 నెలల పిల్లాడు దెయ్యమై పగ తీర్చుకుంటే ఎలా ఉంటుంది? అనే కాన్సెప్ట్‌తో టాలీవుడ్‌లో ఓ మూవీ తీస్తున్నారు. అదే 'నెపోలియన్ రిటర్న్స్'. గతంలో నీడ పోయింది సర్ అనే స్టోరీతో మూవీ తీసిన ఆనంద్ రవి అనే దర్శకుడు.. ఇప్పుడు ఈ మూవీతో వస్తున్నాడు. దర్శకత్వం వహించడంతో పాటు హీరోగానూ ఆనంద్ రవి నటిస్తున్నాడు. ఆటో రాంప్రసాద్, దివి తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతానికైతే గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఇందులో గేదె దెయ్యం వచ్చింది, నన్ను పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయమంది అనే డైలాగ్స్ చెప్పారు. కానీ ఆదివారం జరిగిన ఈవెంట్‌లో దర్శకహీరో ఆనంద్ రవి మాట్లాడుతూ.. మెయిన్ ప్లాట్ ఏంటో చెప్పాడు. 9 నెలల వయసు అంటే సరిగా నిలబడం, నడవడమే రాదు. అలాంటిది పిల్లాడు దెయ్యంగా మారి పగ తీర్చుకోవడం అనే పాయింట్ బాగానే ఉంది. కానీ దాన్ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి?

# ఎంత అలసిపోయినా అది చేస్తే మాత్రం.. ఎనర్జీ వచ్చేస్తుంది

ఇటీవల కాలంలో దక్షిణాదిన అతి తక్కువ సమయంలో 'స్టార్‌డమ్' సంపాదించిన హీరోయిన్లలో శ్రీలీల టాప్‌లో ఉంది. తెలుగులో బిజీగా ఉంటూనే, మరోవైపు బాలీవుడ్‌లోనూ ఎంటరవుతోందీ డ్యాన్సింగ్ క్వీన్. మాస్ మహారాజ్ రవితేజ సరసన 'మాస్ జాతర 'తో అలరించేందుకు సిద్ధమైన ఈ వైరల్ వయ్యారి పంచుకున్న కొన్ని ముచ్చట్లివి..

సెట్లో నిశ్శబ్దంగా ఉండటం నాకు నచ్చదు. సెట్ అంతా కలియతిరుగుతూ, అందర్నీ పలకరిస్తూ సందడిగా ఉంటా. కో-స్టార్స్ మీద సరదాగా ప్రాంక్స్ చేస్తా. సెట్ నుంచి బయటకి రాగానే ఆ రోల్ నుంచి స్విచాఫ్ అయిపోతా. అందుకే ఒకేసారి రెండు మూడు సినిమాలు చేస్తున్నా. షూటింగ్‌తో ఎంత అలసిపోయినా... పుస్తకం తెరిస్తే మాత్రం ఆసక్తిగా చదువుతా. బుక్ రీడింగ్ చాలా ఇష్టం. కొత్త భాష నేర్చుకోవడం అంటే భలే ఆసక్తి. ఆరు భాషల్లో గలగలా మాట్లాడతా. ఇంట్లో అందరం తెలుగులోనే మాట్లాడతాం. బెంగళూరులో పెరిగాను కాబట్టి కన్నడ వచ్చు. భాష మీద ఇష్టంతో తమిళం నేర్చుకున్నా. మెడిసిన్ ముంబాయిలో చేయడం వల్ల హిందీ వచ్చేసింది. ఇక స్కూల్‌లో సెకండ్ లాంగ్వేజ్ ఫ్రెంచ్ కాబట్టి అది కూడా వచ్చు. ఇంగ్లీషు

ఎలాగూ మాట్లాడేస్తా. చిన్నప్పటి నుంచీ మేకప్ వేసుకోవడమంటే సరదా. అమ్మ హ్యాండ్‌బ్యాగ్ నుంచి లిప్‌స్టిక్ దొంగిలించి మరీ వేసుకునేదాన్ని. ఓసారి దొరికిపోయి అమ్మతో అట్లకాడ దెబ్బలు కూడా తిన్నా. అమ్మ చేసిన అన్నం, ముద్దపప్పు అంటే ఇష్టం. వాటికి నెయ్యి, ఆవకాయ జోడించి.. లొట్టలేసుకుంటూ లాగించేస్తా. పనీర్ మండీ అంటే చాలు... ఎనర్జీ వచ్చేస్తుంది. నిద్ర లేవగానే స్ట్రెచెస్ చేసి.. ఫోన్ చెక్ చేసుకుంటా. తర్వాత బ్లాక్ కాఫీ తాగి, కాసేపు వ్యాయామం చేస్తా. ఆపై కాసేపు ప్రశాంతంగా నచ్చిన సంగీతం వింటా. మ్యూజిక్ వింటే నాకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చేస్తుంది. రోజంతా హైపర్‌గా ఉంటా. నేను మాట్లాడడం మొదలుపెడితే పాజ్ బటన్ ఉండదు. వస పిట్టలా వాగుతా. అందుకే 'నువ్వు గోడలతో కూడా మాట్లాడగలవు లీలా' అంటారు ఫ్రెండ్స్. నాకు కాబోయేవాడికి ముచ్చటగా మూడు లక్షణాలుండాలి. మొదటిది... కొన్ని విషయాల్లో నన్ను భరించడం కష్టం. అయితే ఆ కష్టాన్ని కూడా ఇష్టంగా భరించాలి. రెండోది... చక్కని హాస్య చతురతతో నవ్వించే వాడై ఉండాలి. మూడోది.. ఫ్యామిలీమ్యానై వుండాలి. ఈ మూడు గుణాలుంటే కళ్లు మూసుకుని ఓకే చేస్తా. కాకపోతే పెళ్లి చేసుకునేందుకు బోలెడు సమయం ఉంది. ఇప్పటికీ అన్ని విషయాల్లోనూ అమ్మ మీదే ఆధారపడతా. అమ్మ లేకుండా ఒంటరిగా నిద్రపోలేను. నాకు భయం. అందుకే ఔట్‌డోర్ షూటింగ్‌లకు అమ్మను వెంట తీసుకెళ్తా. కోపం వస్తే అమ్మ మీద అరిచేస్తా. కోపం చల్లారాక అమ్మను తిట్టినందుకు ఏడుస్తా.



# రష్మిక ముఖానికి సర్జరీ.. అసలేమైంది

ఇండస్ట్రీ .. ఒక గ్లామర్ ప్రపంచం. ఇక్కడ అందం అనేది చాలా ముఖ్యం. హీరోయిన్లకు అయితే అదే కెరీర్ అని చెప్పొచ్చు, అందుకే హీరోయిన్లు పొట్ట మాడ్చుకొని ఫిట్ గా ఉండడానికి జిమ్ చేస్తారు. ఇక అందాన్ని పెంచుకోవడానికి సర్జరీలు అని, ఫేస్ ట్రీట్ మెంట్స్ అంటూ చేయిస్తునే ఉంటారు. అయితే ఈ మధ్య ప్రతి ఒక్కరు కూడా ఫేస్ ట్రీట్ మెంట్ చేయించుకుంటున్నారు. లిప్ ఫిల్లర్లు వేయిస్తున్నారు. కొంతమందికి అవి సెట్ అవుతున్నా ఇంకొంతమందికి అస్సలు సెట్ అవ్వడం లేదు. ఇక ఇప్పుడు ఈ ఫేస్ ట్రీట్ మెంట్లు, సర్జరీల సంగతి ఎందుకు అంటే నేషనల్ క్రష్ రష్మిక మందన్నా సైతం ఆమె ముఖానికి ట్రీట్ మెంట్ చేయించింది. ఈ విషయాన్నీ రష్మికనే స్వయంగా చెప్పుకొచ్చింది. తాజాగా ఆమె ఎయిర్ పోర్ట్ లో ముఖానికి మాస్క్ తో కనిపించింది. సాధారణంగా సెలబ్రిటీలు అందరూ ముఖానికి మాస్క్ తోనే కనిపిస్తారు. కానీ, మీడియాకు ఫోటోలు ఇవ్వడానికి కచ్చితంగా మాస్క్ తీస్తారు. నిన్న రష్మిక ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కోసం హైదరాబాద్ కు వస్తూ ఎయిర్ పోర్టులో దర్శనమిచ్చింది. బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్ లో బ్లాక్ మాస్క్ తో కనిపించింది. అక్కడ ఉన్న కెమెరా మ్యాన్స్.. రష్మికను మాస్క్ తీయమని కోరగా.. ఫేస్ ట్రీట్ మెంట్ అయ్యింది గయ్స్.. తీయలేను అని చెప్పింది. దీంతో రష్మిక ముఖం అందంగానే ఉంటుంది కదా.. పేస్ ట్రీట్మెంట్ ఎందుకు.. ? అని ఆరాలు తీయడం మొదలుపెట్టారు. ఇక ముందు ముఖానికి ఇప్పటి రష్మిక ముఖానికి కొద్దిగా తేడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆమె లిప్స్ దగ్గర సర్జరీ చేయించుకుందని నెటిజన్స్ మాట్లాడుకుంటున్నారు. ఆమె పై పెదవి ఉబ్బినట్లు కనిపిస్తుంది. ఇక పెళ్ళిలో కొత్తగా కనిపించడానికి అమ్మడు రెడీ అవుతుండొచ్చు అని మరికొందరుచెప్పుకొస్తున్నారు . ఏదిఏమైనా ఇలాంటివి మంచిది కాదు.. రష్మిక నేచురల్ గానే బావుంటుంది అని అభిమానులు చెప్పుకొస్తున్నారు.

# 2026లో చిరు ఫ్యాన్స్‌కి సూపర్బ్ ట్రీట్.. ఇక సందడే సందడి



మెగాస్టార్ చిరంజీవి పదేళ్ల గ్యాప్ తర్వాత రీ ఎంట్రీ ఇచ్చి వరుస సినిమాలతో సందడి చేస్తున్నారు. ఆయన రీ ఎంట్రీ చిత్రం ఖైదీ నంబర్ 150 సూపర్ హిట్ కావడంతో సినీ పరిశ్రమలో చిరు మళ్లీ తన ప్రత్యేక స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఆ తర్వాత వచ్చిన ఆచార్య చిత్రానికి మంచి స్పందన రాకపోవడం, గాడ్ ఫాదర్ సినిమా అంచనాలు అందుకోకపోవడం ఫ్యాన్స్‌ని నిరాశపరిచింది.ఆ తరువాత వచ్చిన వాల్తేరు వీరయ్య సినిమా హిట్ అయినప్పటికీ, భోళా శంకర్ నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత దాదాపు ఏడాది పాటు చిరంజీవిని వెండి తెరపై చూడడం సాధ్యం కాలేదు. కొన్నాళ్లుగా విశ్వంభర సినిమాతో బిజీగా ఉన్నారు చిరు. ఈ సినిమా 2026 సమ్మర్‌కు రానుంది.. గ్రాఫిక్స్, కొన్ని రీ-షూట్‌లు కారణంగా రిలీజ్ ఆలస్యం అయింది. ఏదేమైన సమ్మర్‌లో రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విశ్వంభర షూటింగ్ పూర్తి కాగా, చిన్న ప్యాచ్ వర్క్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేస ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతోంది.మరోవైపు అనీల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వర ప్రసాద్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా విడుదల కానుంది.

చిరు -బాబి కాంబినేషన్లో కొత్త చిత్రం 2026 దసరా లేదా దీపావళికి రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఈ సినిమాపై కూడా మంచి అంచనాలు ఉన్నాయి. మరొక ఆసక్తికర విషయం ఏమిటంటే, చిరు.. దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమా చేయనుండగా, ఈ సినిమాని 2026లో సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నారు. ఏదేమైనా 2025లో చిరు నుంచి ఒక్క సినిమా రాకపోయినా 2026లో మాత్రం వడ్డీతో సహా తీర్చేసేందుకు సిద్ధమయ్యారు మెగాస్టార్

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,